శ్రీ బాల గాయత్రి బ్రాహ్మణ వధూవరుల సమాచార కేంద్రము, విజయవాడ.
ఆర్గనైజర్: యమ్. ఎన్. వి. సూర్యనారాయణ మూర్తి,
23-36/1-16, అయ్యప్పటవర్స్, GF-1 మెయిన్‌రోడ్డు, శ్రీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ.
ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు వధూవరుల సమాచారము కొరకు సంప్రదించగలరు.
98490 15042



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



2022
స్వచ్ఛ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
తేది: 3-7-2022, ఆదివారం
మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు
వేదిక: జనహిత మ్యాట్రిమోనీ,
విశాఖ సమాచారమ్ బిల్డింగ్, పిఠాపురం కోలనీ, హోటల్ వి.జి. గ్రాండ్ పక్కన, విశాఖపట్నం-530003
పురోహితులు, ద్వితీయ సంబంధాల ప్రత్యేక వివాహ పరిచయ వేదిక.
రిజిస్ట్రేషన్ కొరకు
సెల్: 8247526179, 8075412883, 7382962196



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 232 విశాఖపట్నం, 2 జూలై 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur


## ఏపీకి నెంబర్ వన్ ర్యాంకు ఎలా



కేంద్రం విడుదల చేసిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీకి తొలి ర్యాంకు వచ్చింది. కానీ, కేంద్ర ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీ మాత్రం ఇది ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. పరిస్థితులు అలా లేవంటూ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ కామెంట్ చేసారు. ఏపీ ప్రభుత్వం పైన విమర్శలు చేసారు. ఆర్టీసీ చార్జీలు రెండు నెలల్లో రెండుసార్లు పెంచటాన్ని తప్పు బట్టారు. కేంద్రం డీజిల్, పెట్రోల్ రేట్లు తగ్గిస్తే రాష్ట్ర ప్రభుత్వం బస్ ఛార్జీలు పెంచడమేంటని ప్రశ్నించారు. ద్యోగుల జీపీఎఫ్ నుంచి రూ. 800 కోట్లు లాగేయటం దారుణమని వ్యాఖ్యానించారు.

అడిగితే సాంకేతిక లోపం అంటున్నారని.. అప్పు పుట్టని రోజు ఏదో ఒక ఎకౌంట్లోకి దూరి లాగేస్తున్నారంటూ దుయ్యబట్టారు. ఎమ్మెల్యేల ఎకౌంట్లలో సొమ్ములకు సాంకేతిక లోపం జరగదేమని ప్రశ్నించారు. వెంటనే లాగేసిన సొమ్ము ఎకౌంట్లలో వేయాలని జీవీఎల్ డిమాండ్ చేసారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీ ముందుందనడానికి వాస్తవ పరిస్థితులు అలా లేవని చెప్పుకొచ్చారు. ఈ ర్యాంకింగ్స్ విధానాన్ని పునః సమీక్షించాలని జీవీఎల్ కేంద్రాన్ని

(మిగతా 2లో)

# సమాజ సేవలో వైద్యుల పాత్ర కీలకం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమాజ సేవలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా ఇన్చార్జి ,వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక అంకోస భవనంలో ఏర్పాటు చేసిన జాతీయ వైద్యుల దినోత్సవం కార్యక్రమం మంత్రి విడదల రజిని అధ్యక్షతన టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వైద్యుల సేవలు మరువలేనివని, కోవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయకుండా తమ సేవలను అందించారని పేర్కొన్నారు. మానవాళి ఆరోగ్యానికి అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ఆరోగ్యకర సమాజానికి వైద్యులు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు.

అనంతరం టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైద్యులు భగవంతుడితో సమానమని అన్నారు. పేదవారికి ఉచితంగా మంచి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నారని అన్నారు. సమాజ సేవకు కృషి చేస్తున్న వైద్యులను అభినందించారు.

అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.బి.సత్యవతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించిన డా. బిదన్ చంద్రరాయ్ పుట్టిన రోజుకు గుర్తుగా జులై 1 న వైద్యుల దినంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. నేను ఒక వైద్యురాలుగా గర్వపడతానని పేర్కొన్నారు. విధి నిర్వహణలో వైద్యులు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అందుకు ఎంతో ఓర్పు అవసరమని అన్నారు.

జిల్లా వైద్యాధికారిణి డా.కే.విజయలక్ష్మి జిల్లాలో వైద్య

(మిగతా 2లో)

# 2024 లో మెజారిటీ సాధిస్తాం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గిరిజనులంతా ఏకపక్షంగా వైయస్ రాజశేఖరరెడ్డి గారి కుటుంబం పక్షాన్ని నిలిచారని, వచ్చే 2024 ఎన్నికల్లో ఇప్పుడు సాధించిన దానికి మించిన మెజార్టీని సాధిస్తామని పాడేరు శాసన సభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. అల్లూరి సీతామరాజు జిల్లా అరకు నియోజకవర్గ స్థాయి వైయస్ ఆర్ సీపీ ప్లీనరీ సమావేశంలోనూ, అనంతరమూ అమె మీడియాతో మాట్లాడుతూ తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించినందుకు ముఖ్యమంత్రి వర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ...తనపై ఉంచిన నమ్మకాన్ని, జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలను ఒమ్ము చేయకుండా పని చేసేందుకు కృషి చేస్తానని లికొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు.

## జ్యూయలరి సంస్థలు ప్లాస్టిక్ నిషేదానికి తోడ్పాటు అందించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ఉన్న జ్యూవలరి సంస్థలు నిషేదిత ప్లాస్టిక్ నిర్మూలనకు వారి వంతు సహకారం అందించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం ఆయన ఆశీల్మెట్ట వద్ద ఉన్న వైశ్యరాజు జ్యూయలరి సంస్థలో ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జ్యూవలరి ఏర్పాటు చేసి నిషేదిత ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వాడే వస్తు ప్రదర్శనను తిలకించారు. తదుపరి కమిషనర్ మాట్లాడుతూ వైశ్యరాజు జ్యూయలరి సంస్థ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తున్నందుకు అభినందించారు. వైశ్యరాజు జ్యూయలరి వారి వద్దకు వచ్చే వినియోగదారులకు, ఉద్యోగస్తులకు ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కల్పించే విధానం వచ్చిందని, అలాగే మిగిలిన చిన్న, పెద్ద జ్యూయలరి యాజమాన్యాలు నగరంలో నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వలన జరిగే అనార్ధాలను ప్రతి వినియోగదారులకు తెలియజేయాలని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలు తేనె, అటవీ ప్రాంతంలో దొరికే పళ్ళు, కాయలు అమ్ముకునే వారిని, నేడు ప్లాస్టిక్ నిర్మూలన వలన వారు ఆకులు, కలప మొదలైనవి సేకరించి నగరానికి పంపడం వలన వారికి ఉపాధి కూడా పెరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, వైశ్యరాజు జ్యూయలరి డైరెక్టర్లు వి. భార్గవ రాజు, వి. నరేష్ రాజు, వి. కిరణ్ కుమార్ రాజు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరోనాకేసుల ఊగిసలాట



భారతదేశంలో కరోనా కేసుల హెచ్చుతగ్గులు కొనసాగుతున్నాయి. తాజాగా కొత్త కేసులు కాస్త తగ్గిన పరిస్థితి కనిపిస్తుంది. భారతదేశంలో శుక్రవారం 17,070 తాజా కోవిడ్ కేసులు నమోదు అయ్యాయి. మునుపటి రోజు 18,819 పోలిస్తే 1800లకు పైగా కేసులు తగ్గాయి. గత 24 గంటల్లో 23మరణాలు నమోదయ్యాయి. మళ్ళీ దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని సూచిస్తుంది.

14,413 మంది గత 24 గంటల్లో కరోనా మహమ్మారి బారి నుండి బయట పడ్డారు. రికవరీల కంటే కొత్త కేసులే ఎక్కువ నమోదయ్యాయి. ప్రస్తుతం దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,07,189కి చేరుకుంది. ప్రస్తుతం దేశంలో రోజువారీ కరోనా కేసుల సానుకూలత రేటు 3.40 శాతంగా ఉంది. వారపు సానుకూలత రేటు 3.59 శాతంగా ఉంది. దేశంలో ప్రస్తుతమున్న యాక్టివ్ కేసులు మొత్తం కేసుల్లో 0.25 శాతంగా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో రికవరీ రేటు 98.55 శాతానికి చేరుకుంది.

ఒక్కరోజే 5.02లక్షల మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇప్పటివరకు దేశంలో మొత్తం 4.34 కోట్ల మందికి కరోనా సోకగా ఇప్పటి వరకు 4.28 కోట్ల మంది కరోనాను జయించారు. 5.25 లక్షల మంది కరోనా మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉంటే కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకు 197 కోట్లకు పైగా వ్యాక్సిన్ డోసులు పంపిణీ అయ్యాయి. ఇక కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడుతో పాటు పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేంద్రం అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది.

మాస్కులు ధరించాలని, సామాజిక దూర నిబంధనలు పాటించాలని పదే పదే హెచ్చరిస్తుంది. ఇక ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా కరోనా విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తుంది. కరోనా మహమ్మారి రూపు మార్చుకుంటుంది కానీ తగ్గలేదని చెప్తుంది. మహమ్మారి మళ్ళీ అనేక దేశాలలో వ్యాప్తి చెందుతుందని చెప్పి అలెర్ట్ చేస్తుంది.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అదీప్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం భరణికం పంచాయతీ లో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు ప్రారంభించారు. ముందుగా భరణికం పంచాయతీ లో మండల పరిషత్ నిధులు, గ్రామ పంచాయతీ నిధులు నుండి కొమ్మోజు వారి వీధిలో సుమారు 5 లక్షల రూపాయల తో చేపట్టిన పైప్ లైన్ పనులకు ప్రారంభోత్సవం అనంతరం పంచాయతీ లో ఆర్ %డ% బి నిధులు నుండి సుమారు 130 లక్షల తో చేపడుతున్న పరవాడ - తోటాడ రోడ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కట్టుబడి పని చేస్తున్నారని ఇందులో భాగంగానే గ్రామాల్లోని మారుమూల ప్రాంతాల్లో సైతం రోడ్లు నిర్మిస్తున్నాం అని అన్నారు.రోడ్లు మరమ్మతులుకు నోచుకున్న ప్రాంతాల్లో మరమ్మత్తులు చేస్తున్నామని ,రోడ్లు పూర్తిగా పాడైన ప్రాంతాల్లో బి.టి రోడ్లు వేస్తున్నాం అని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పాలన సాగుతోందని అని అన్నారు. అభివృద్ధికి శంకుస్థాపనలే కాకుండా వాటి పరిశీలన చేపట్టి అనతి కాలంలోనే అందుబాటులోకి వచ్చే విదంగా కృషి జరుగుతుంది అన్నారు. అనంతరం పరవాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న లిజగనన్న అమ్మఒడిలి మూడో విడత కార్యక్రమంలో అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని అమ్మఒడి పథకం ప్రారంభించారు. ఎంపికైన వారికి చెక్కులు పంపిణీ చేశారు. చదువే భావితరాలకు మనం ఇచ్చే ఆస్తి అని, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తూ అమ్మ ఒడి, నాడు నేడు, గోరుముద్ద వంటి అనేక కార్యక్రమాలను విద్యార్థుల కోసం అమలు చేస్తున్నారని అని అన్నారు.,చదువుకునే పిల్లలకు పేదరికం అనేది అడ్డుకకూడదని , అదేవిధంగా పిల్లలు చదువుకునేటప్పుడు పనులకు పోయి బడికి నిలిచిపోకూడదని మంచి ఉద్దేశంతో మన జగనన్న "జగనన్న అమ్మ ఒడి"

(మిగతా 2లో)

# మీటర్ సమస్యలు పరిష్కరించాలని సిఎండి ఆఫీస్ వద్ద ధర్నా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎపిఇపిడిసిఎల్ పరిధిలో పనిచేస్తున్న మీటర్ రీడర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ డిమాండ్ చేసారు. ఈ రోజు గురుద్వార్ వద్ద గల సిఎండి కార్యాలయం వద్ద 5జిల్లాల మీడర్ రీడర్ల ధర్నా జరిగింది. ఈ ధర్నాలో ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ మీటర్ రీడర్ల పనిదినాలు తగ్గించే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని, పీసురేటు విధానాన్ని రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, జీతాల్లో కోతలు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అనేకసార్లు అధికార్ల దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళినా పరిష్కారం కాలేదన్నారు. అందుకే ఛలో సిఎండి ఆఫీస్ కార్యక్రమం చేపట్టామన్నారు.

గౌ. రాష్ట్రముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలోను, మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాలలో మీటర్ రీడర్లుకు న్యాయం చేస్తామని, పీసు రేటు విధానాన్ని, కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేసి దశలు వారీగా అందరిని సంస్థలో విలీనం చేస్తామని ప్రకటించారన్నారు. కాని నేటి వరకు విద్యుత్ మీటర్ రీడర్స్ యొక్క ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, ఇప్పుడు పని దినాలు కుదిస్తామని చెప్పి పని భారాన్ని విపరీతంగా పెంచుతున్నారన్నారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ 2021 డిసెంబర్ 22వ తేదీన నాటి గౌ. విద్యుత్ శాఖామంత్రి బాలినేని శ్రీనివాసరావు, ఈపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్, సిఎండీలు వారి సమక్షములో జరిగిన చర్చలలో మీటర్ రీడర్లు సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చియున్నారు. ఇప్పుడు ఇస్తున్న రెమ్యూనరేషన్ 2022 ఏప్రిల్ నుండి పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు.

ఇప్పటికే దాదాపు మీటర్ రీడర్లంతా నెలలో రీడిరగ్ లు తీయడం అయిపోయిన తర్వాత మిగిలిన రోజుల్లో ల్కెన్ మెన్లకు సహాయకులుగా డీ - లిస్టులు, మీటర్ చేంజ్ లు, ల్కెన్ మరమ్మతులు వంటి పనులలో సహాయ పడుతున్నారని అందువలన పీస్ రేట్ విధానం రద్దు చేసి మీటర్ రీడర్లందర్నీ నెలవారి జీతాలకు పెట్టుకుని స్పాట్ బిల్లింగ్ తర్వాత మిగిలిన రోజుల్లో డిపార్ట్మెంట్ పనులకు ఉపయోగించుకున్నట్లయితే అటు డిపార్మెంట్‌కు ఇటు మీటర్ రీడర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.

అనంతరం సిఎండి సంతోష్‌రావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిఎండిగారు మాట్లాడుతూ మీటరు రీడర్ల పనిదినాలు కుదించబోమని ఇప్పటివలే 15 తారీఖు లోపు రీడిరగ్‌లు పూర్తి చేయాలని తెలియజేసారు. డోర్ లాక్‌లో వున్న వాటికి జీతంలో కోత లేకుండా అపుతామన్నారు. మీటర్ రీడర్స్ ఎవరినీ విధుల నుండి తొలగించే ఉద్దేశం తమకు లేదని వీళ్ళందరూ యధావిధిగా విధుల్లో కొనసాగుతారని స్మార్ట్ మీటర్లు కంపెనీ పరిధిలో పెట్టే ఆలోచన లేదని తెలియజేసారు. మీటర్ రీడర్ల పీసు రేటు పెంపుదల విషయం ఫైనాన్స్‌తో కూడుకున్నది కాబట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాతామని తెలియజేసారు.

ఈ ధర్నాకు ముందు గురుద్వార సెంటర్ నుండి సిఎండి కార్యాలయం

(మిగతా 2లో)

## పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జూలై 6 నుంచి 15 వ తేదీ వరకు జరుగు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కే.ఎస్.విశ్వనాథన్ కోరారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ పరీక్షలను ఉమ్మడి జిల్లాలోని 70 పాఠశాలలను పరీక్షా కేంద్రాలగా ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో 31 పాఠశాలలను విశాఖ జిల్లాలోను, 30 పాఠశాలలను అనకాపల్లి జిల్లాలోను , 9 పాఠశాలలను అల్లూరి సీతారామరాజు జిల్లాలోను ఎంపిక చేయడం జరిగిందని, వీటిలో మొత్తం 15,435 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరగుతారని తెలిపారు. జిల్లా అధికారులందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, నిరంతర విద్యుత్తు ఉండేటట్లు చూడాలని, రవాణా శాఖ అధికారులు నిర్ణీత సమయానికి బస్సులు నడపాలని ఆదేశించారు. పరీక్ష సమయం ఉదయం గం.9.30 నిల నుండి మధ్యాహ్నం గం12.45 నిల వరకు జరుగునని తెలిపారు. ఉపాధ్యాయులు,

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## ఏపీకి నెంబర్ వన్ ర్యాంకు ఎలా

కోరారు. ఎఫ్ఆర్బీఎం ఆంక్షలకు లోబడి రాష్ట్రాలు అప్పులు చేయాలని సూచించారు. కానీ కొన్ని రాష్ట్రాలు కళ్లు కప్పి రుణాలు తీసుకుంటున్నాయంటూ వ్యాఖ్యానించారు.

దీనికి కూడా ఇపుడు కేంద్రం బ్రేకు వేసిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలోని నేతలు కేంద్రం ఇచ్చిన రేటింగ్ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నామని.. స్వయంగా సీఎం జగన్ పారిశ్రామిక వేత్తలకు ఏ అవసరమైన ఒక్క ఫోన్ చేస్తే అన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇక, ఇప్పుడు బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యల పైన వైసీపీ నేతలు ఏ విధంగా రియాక్ట్ అవుతారో చూడాలి.

## సమాజ సేవలో వైద్యుల పాత్ర కీలకం



సేవలకు సంబంధించి జరుగుతున్న వైద్య సేవా కార్యక్రమాలను దృశ్య, శ్రవణ రూపంలో ప్రజా ప్రతినిధులకు, హాజరైన వైద్యులకు వివరించారు.

కార్యక్రమం అనంతరం సీనియర్ వైద్యులను ప్రజా ప్రతినిధులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ, ఏ.అదీప్ రాజ్, వాసుపల్లి గణేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ కే.ఎస్. విశ్వనాధన్, డిఎంఈ ఏపీ, డా.రాఘవేంద్రరావు , కేజీహెచ్ పర్యవేక్షకురాలు డా.మైథిలి, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రమేష్ కిషోర్ ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అదీప్

ప్రవేశపెట్టారన్నారు.ఒక్క మన పరవాడ మండలం లో మొత్తం 6980 మంది విద్యార్థులకు మొత్తం 10 కోట్ల 47 లక్షలు రూపాయలు ప్రభుత్వం ఇప్పుడు పంపిణీ చేస్తున్నది అన్నారు.అలాగే సంవత్సరానికి రూ.20 వేల నుంచి రూ.24 వేలు చెలిస్తే కానీ, లభించని "బై-జూస్" విద్యను ఇకపై విద్యార్థులకు ఉచితంగా అందించనున్నారు మన జగనన్న. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిన జగనన్నకు రాష్ట్ర అందరూ మీ ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. సేత్రువులందరు ఏకమైన కూడా జగనన్న ఒంటరిగా పోరాడుతున్నారని దేవుని దయ మీ అందరి ఆశీస్సులు ఉన్నంత వరకు జగనన్న ను ఎవరూ ఏమీ చేయలేరు అన్నారు. అమ్మ ఒడి మూడో విడత డబ్బులు విడుదల చేస్తున్న సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన తల్లిదండ్రులు మొహాల్లో ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని పేదరిక నిర్మూలనకు విద్య ఒక్కటే పరిష్కారమని కావున ప్రతి ఒక్కరు తమ పిల్లలను బడులకు పంపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , జడ్పీటీసీ పి.ఎస్.రాజు , వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు , భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీటర్ సమస్యలు పరిష్కరించాలని సిఎండి ఆఫీస్ వద్ద ధర్నా

వరకు భారీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో మీటర్ రీడర్ల రెగ్యులరైజ్ చేయాలని, పీసు రేటు రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని దినాల కుదింపు ఆపాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ మీటర్ రీడర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.రామకృష్ణ, కె.ఎస్.డి.యస్.కె.రెడ్డి, విశాఖ జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు ఓ.శ్రీనివాసరావు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పి.నాగబాబు, విజయనగరం జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ఆర్.కుమార్‌స్వామి, ప్రధాన కార్యదర్శి జె.పి.భూషణ్‌రెడ్డి, మరియు బ్రహ్మాజీతో పాటు వందలాది మంది మీటర్ రీడర్లు 5 జిల్లాల నుంచి పాల్గొన్నారు. ఈ ధర్నాకు హాజరు కాకుండా అనేక చోట్ల పోలీసులు మీటర్ రీడర్స్‌ను ముందస్తు అరెస్టు చేసారు. అయిన పెద్ద సంఖ్యలో మీటర్ రీడర్లు హాజరై ఈ ధర్నాను జయప్రదం చేసారు.

## పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులు అందరు అందుబాటులో ఉండాలని, పరీక్షలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా నిర్వహించేందుకు గాను పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపు కొసం ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని , అలాగే పరిసర ప్రాంతంలో గల జిరాక్స్ సెంటర్లు మూసివేయాలన్నారు . పరీక్షా కేంద్రాలలో అనుమతి లేనిదే ప్రవేశించరాదని, అతిక్రమించిన వారికి చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేసారు. కళాశాలల యాజమాన్యాలు, సంబంధిత సిబ్బంది ఏవిధమైన మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని లేనిచో కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.

అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు అనుమతించబడవని తెలియజేశారు. విద్యార్థులను మరింతగా మెరుగుపరిచేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నామని, ఓరియెంటేషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జగనన్న విద్యా కానుక ఈ నెలలో పంపిణీ జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , మూడు జిల్లాల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు, జీవీఎంసీ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, రవాణా, తపాలా , పోలీసు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ సాయి రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డి జన్మ దిన వేడుకలు ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ అధ్వర్యంలో 12 వ వార్డు పెదగదిలి శివాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సిపి పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వంశీ యువసేన అధ్యక్షులు , వైసీపీ సీనియర్ నాయకుడు ధూళి రఘు , నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, వైసీపీ నాయకులు పారి పిల్లి రామారావు, నగర్ బీసీసెల్ అధ్యక్షురాలు సత్యాల సాగరిక, సిటీ జనరల్ సెక్రెటరీ సత్యాల వెంకట్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పరిశీలనలలో భాగంగా 3 వ జోన్, 20వ వార్డు పరిధిలోని పెదవాల్తేరు, శ్రామిక నగర్, వాల్తేరు ప్యాలెస్ లే-అవుట్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డెంగ్యూ కారకాలైన దోమలు నిల్వ ఉన్న మంచి నీటి నుండి పుడతాయని, మంచి నీరు నిల్వలేకుండా చూడాలని, ముఖ్యంగా మంచినీటి తొట్టెలు, పూల కుండీలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంన నిల్వ ఉన్న నీరు, కొబ్బరి బొండాలు, టైర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ తదితర వస్తువులలో నీటి నిల్వ లేకుండా చేయాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని, ఇంటిలోనూ ఇంటి పరిసరాలలోను పొడిగా వుండే విధంగా చూడాలని స్థానిక ప్రజలకు సూచించారు. విరివిగా వర్షాలు పడుతున్నందున రోడ్డు మార్జిన్లలో వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలని, శానిటరీ అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు వారి పరిధిలో ఉన్న ఇళ్ళను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిసరాలు డ్రై గా వుండే విధంగా ఆ ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కాలువలలో దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు యాంటీ లార్వా మందులను పిచికారీ చేయాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. చెత్త అధికంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి చెత్త పడనీయకుండా చర్యలు తీసుకోవాలని, కాలువలలో మురుగునీరు నిల్వ లేకుండా వ్యర్థాలను తొలగించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమంలో పాల్గొని, ప్రజలకు దోమలు ఏ విధంగా వృద్ధి చెందుతాయో ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శిలు, ఆశా వర్కర్లు ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులు వుంటే వారికి తగిన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, టిపీస్ ప్రమీల, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, మలేరియా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మళ్లింపు, దుర్వినియోగం, మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లకు నిధులు కేటాయించకపోవడం, దళితులపై దాడులు, దళిత మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను ఖండిస్తూ శుక్రవారం అనకాపల్లి మండలంలోని శంకరం గ్రామంలో ఉన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన దీక్ష చేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ కి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జిపీలా గోవింద సత్యనారాయణ సంఘీభావంతెలి పారు.అనంతరం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర,రాష్ట్ర మహిళా నాయకులు కొణతాల రత్నకుమారి,విలియం కేరి, తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు ఎంపీటీసీ తోటాడ విజయ్, కాయల ప్రసన్న, టి ఎన్ ఎస్ ఎఫ్, సా పుష్ప, బెల్లాన నూకరాజు, పరవాడ సురేష్,గొర్లి సుబ్బారావు, బోణి గణేష్, మైలపల్లి పోతురాజు, బెల్లాన శ్రీనివాసరావు,భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# తుని రూరల్ పోలీసులపై ఎస్పీకి పిర్యాదు




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** తుని మండలం డి.పోలవరం గ్రామానికి చెందిన పేరూరి సూర్య కాంతం అనే మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి తుని రూరల్ పోలీసుల పని తీరుపై జిల్లా ఎస్పీకి పిర్యాదు చేసారు. తుని రూరల్ పోలీసులు తనను,తన కుటుంబ సభ్యులను స్థానిక రాజకీయ నాయకుల అండతో తీవ్రంగా వేధిస్తున్నారని జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబుకు శుక్రవారం పిర్యాదు చేసారు.జిల్లా ఎస్పీ కలుగజేసుకుని న్యాయ విచారణ చేసి తమకు న్యాయం చేయాలంటూ లేకుంటే తామంతా సామూహిక ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. తాను బిసి వర్గానికి చెందిన మహిళలనని తమ తాతల కాలం నుంచి ఉన్న 62 , సెంట్ల భూమిని దాదాపుగా 80,సంవత్సరాల నుండి అందులోనే నివాసం ఉంటున్నామని ఇప్పుడు ఎమ్మెల్యే అండతో మాజీ సర్పంచ్ చింతల వెంకట రమణ తన అనుచరులతో అధికారులపై ఒత్తిడి తెచ్చి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై తుని రూరల్ పోలీసులకు పిర్యాదు చేస్తే ,తమకు న్యాయం చేయక పోగా తమ కుటుంబ సభ్యులందరిని వేధిస్తున్నారని దీనిపై ఎస్పీ సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు ఈమె వెంట కుటుంబ సభ్యులు కూడా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు.

## బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్‌కు స్థల సేకరణ చేయాలి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఆటోమాటిక్ మిల్క్ కలెక్షన్స్ సెంటర్ (ఏఎంసీయు), బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్(బీఎంసీయు), మల్టిపర్పస్ ఫెసిలిటీ సెంటర్ (గొడౌన్లు)లకు అనువైన స్థల సేకరణ పనులు వేగవంతం చేయాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జేసీ ఇలక్కియ.. డివిజన్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో గొడౌన్లు, ఏఎంసీయు, బీఎంసీయులకు భూ సేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతులకు వివిధ అవసరాలకు ఉపయోగపడే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మల్టిపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల నిర్మాణం చేపడుతోందని.. ఇందుకు కాకినాడ జిల్లాకు 31 గొడౌన్లు మంజూరయ్యాయన్నారు. అదేవిధంగా తొలి దశ కింద 133 బీఎంసీయులు, 171 ఏఎంసీయులు ఏర్పాటుచేయనున్నట్లు జేసీ తెలిపారు. ఈ భవన నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూముల గుర్తింపుపై అధికారులు దృష్టిపెట్టాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీవో బీకే దుర్గాప్రసాద్, మార్కెటింగ్ ఏడీ కె.ఆర్.ఆర్.నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ డీడీ ఎన్.నిర్మల కుమారి, ఎస్.ఈ. పీఆర్ ఎం.శ్రీనివాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 3న ఫైబర్ సెమినార్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఈ నెల మూడవ తేదీ ఆదివారం నాడు కాకినాడ సూర్యకళామందిరంలో ఏపీ కనెక్ట్ ఫైబర్ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ఫైబర్ యమ్ యస్ ఓ బండారు కృష్ణ మూర్తి తెలిపారు. శుక్రవారం ఉదయం విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టెలికాం, ఇంటర్నెట్, కేబుల్ రంగాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారని కృష్ణ మూర్తి తెలిపారు. ఈ సమావేశంలో అభివృద్ధి చెందిన వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు ప్రదర్శన, వాటిని వివరించేందుకు 5జీ , ఓటిపి వంటి నూతన టెక్నాలజీ మీద అనుభవం ఉన్న స్పెషలిస్ట్ లు పాల్గొంటారని తెలిపారు. కాకినాడ నగర శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్,రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్ నాథ్ ,తేనేటి వనిత, చెల్లుబోయిన వేణు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తదితరులు పాల్గొంటారని కృష్ణ మూర్తి తెలిపారు. సమావేశంలో అడపా వెంకట్రావు, సీనియర్ పాత్రికేయులు రామదాసు, సూర్య పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 2-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
గ్రీష్మ రుతువు దక్షిణాయనం
ఆషాఢ మాసం

తిథి : శు. తదియ మ. 03.15
నక్షత్రం : ఆశ్లేష పూర్తి
వర్జ్యం : సా. 06.05 ల 07.51



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు . ఇందులో ప్రధానంగా ఎస్సీ ,ఎస్టీ నిధులు నిధులు దుర్వినియోగపరచడం. అలాగే మాల మాదిగ రెల్లి కార్పొరేషన్లకు నిధులు కేటాయించకపోవడంపై. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు . జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులకు ఎటువంటి న్యాయం జరగడం లేదని. అలాగే దళితులపై దాడులు రోజురోజుకీ పెరిగాయని. దళితుల నాయకులు అందరూ కలిసి ఆరోపించారు. మాల, మాదిగ ,రెల్లి కార్పొరేషన్ నిధులు కేటాయించాలని. రాష్ట్రంలో జరుగుతున్న దళితులపై దాడులు వెంటనే ఆపాలని దళిత నాయకులు అందరూ కలిసి ముక్తకంఠంగా నినాదాలు చేసి జగన్మోహన్ రెడ్డి పాలన పై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి జాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొడుగుకుమార్, బంగారు రవిశంకర్, గంట్యాడ ఆదినారాయణ, చెన్న అశోక్ , చిన్ని, పెద్ద సంఖ్యలో ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## బండారుకు కృతజ్ఞతలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా టిడిపి సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధిగా పరవాడ గ్రామానికి చెందిన పైల రామచంద్రరావు నియమించిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కు శుక్రవారం వారి నివాసంలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారు సత్యనారాయణమూర్తి రామచంద్ర రావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండల టిడిపి నాయకులు వియ్యపు చిన్న, సన్యాసి అప్పారావు, పరవాడ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పైల సన్యాసినాయుడు, మండల యువజన నాయకులు పైల చిన్న అక్కునాయుడు, పైల బుజ్జి, తేలు చలపతిరావు, బండారు సత్యనారాయణ, శ్రీధర్, శైలజ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సుభద్ర బలభద సమేత శ్రీ జగన్నాధుని రథోత్సవం పురస్కరించుకొని గురువారం రాత్రి స్థానిక గవరపాలెం అగ్గి మర్రి చెట్టు శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో వేణుగోపాలస్వామి కళ్యాణం అతి వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ అధ్వర్యంలో జరిగిన ఈ అధ్యాత్మిక కార్యక్రమంలో అర్చకులు పుల ఖండం ప్రసాద్ తదితరులు పాల్గొని వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని తిలకించి తరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రమాబాయి అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది

# విశాఖ సమాచారమ్

శనివారం 2-7-2022


## మెగా గ్లోబలైజేషన్

ద్రమ్ముల మోతను సంగీతమంటున్నారు.!
పీలికబట్టల్ని వస్త్ర ధారణ అంటున్నారు.!
భౌతిక అకర్షణను ప్రేమని పిలుస్తున్నారు.!
సహజీవనాన్ని సంసారమంటున్నారు.!
గ్రాఫిక్ గిమ్మిక్కులను సినిమా అంటున్నారు.!
డూప్ ల పోరాటాన్ని హీరోయిజం అంటున్నారు.!
పదవుల పోరాటాన్ని ప్రజాస్వామ్య మంటున్నారు..
అధికార ఆరాటాన్ని రాజకీయమంటున్నారు.!
ఆస్తుల పంపకాన్ని కుటుంబం అంటున్నారు.!
దారితప్పిన సరదాలను సంస్కృతి అంటున్నారు.!
భుక్తి మార్గాన్ని చదువు అంటున్నారు.!
కోరిన కోర్కెలు తీరిస్తేనే... దేవుడంటున్నారు.!
ఆస్తి ఉంటేనే... గొప్పవాడు అంటున్నారు.!
మందు పోయిస్తేనే...మిత్రుడు అంటున్నారు.!
కట్నం తెస్తేనే...భార్య అంటున్నారు.!
సొమ్ములు తెస్తేనే... సంసారం అంటున్నారు.!
కాసులు తెస్తేనే... కాపురం అంటున్నారు.!
నిజాయితీగా ఉంటే... అసమర్థుడం టున్నారు.!
సక్రమంగా ఉంటే... అమాయకు డంటున్నారు.!
అసత్యాలు మాట్లాడితే... బ్రతక నేర్చిన వాడంటున్నారు.!
నిజం పలికితే... నీ కెందుకు పోవోయ్ అంటున్నారు..!
న్యాయబద్ధంగా ఉంటే... ఎలా బ్రతుకుతాడో అంటున్నారు.!
అన్యాయంగా బ్రతికినా... సక్సెస్...ఎంచక్కా ఉన్నాడంటున్నారు.!
అన్యాయాన్ని ఎదిరిస్తే... అతనికెందుకు అంటున్నారు.!
నిజాయితీగా బ్రతికితే... కూడుపెడుతుందా అంటున్నారు.!
మాయకమ్మిన జీవితాన్ని శాశ్వతమనుకుంటున్నారు.!
మరణమనే మహా సత్యాన్ని విస్మరిస్తున్నారు.!
పరిస్థితులకు అనుగుణంగా పాత అర్థం చెరిగిపోయి, ప్రయోజనాలకు అండగా... సరికొత్త పరమార్ధం ఆవిర్భవిస్తోంది.!
స్వార్థ కాంక్షాణుగుణంగా... విపరీతార్థం ఆవిష్కృతమవుతోంది.!
ఇదే గ్లోబలైజేషన్ మహిమ అంటే
టెక్నాలజీ పెరిగింది...
సౌకర్యం పెరిగింది...
విలాసం పెరిగింది...
విజ్ఞానం పెరిగింది...
కాలుష్యం పెరుగింది...
ఖర్చు పెరిగింది...
కల్తీ పెరిగింది...
రసాయన బంధం పెరిగింది...
అన్నీ పెరిగాయి...
కానీ! పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు
మన ఆయుష్ ప్రమాణం మాత్రం 50% పైగా తగ్గింది..
రోగం తెలియని చికిత్సలు..శవాలకు రక్తపరీక్షలు...
విద్య పెద్ద వ్యాపారం...వ్యాధి ఇంకా పెద్ద వ్యాపారం దహించనున్న గ్లోబల్ వార్నింగ్.. భావితరాలకు వార్నింగ్..
అయినా బాధ్యత లేనట్లు.. ఏమి తెలియనట్లు
నటించే మనిషికి శుభాకాంక్షలు.

# వృత్తి నిపుణులతోనే సమాజ ప్రగతి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వృత్తి నిపుణులతోనే సమాజం ప్రగతి పథం వైపు పయనిస్తుందని వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ పి.జి.గుప్తా అన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ అధ్వర్యంలో మారుతీ వాకర్స్ క్లబ్, సెవెన్‌స్టార్స్ ప్రొత్సాహంతో నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన వైద్యుల, ఆడిటర్ల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుప్తా మాట్టాడుతూ కరోనా కష్టకాలంలో ఎందరో వైద్యులు ముందుకొచ్చి రోగులకు సేవలందించారని, మనిషి కష్టాలు అధిగమించేందుకు ఆర్థిక నిపుణులు సేవలందిస్తున్నారని, ఈ రెండు దినోత్సవ వేడుకలు ఒకేరోజు జరగడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా మాజీ గవర్నర్ గేదెల ఇందిరాప్రసాద్ మాట్లాడుతూ వైద్యులు, ఆడిటర్లు సమాజ నిర్దేశకులన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ఈ రెండు రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఐతమ్, ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ కొంచాడ సోవేశ్వరరావు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఉంటూ వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత డాక్టర్ బి.సి.రాయ్‌దని, రాజకీయాల్లో కీలక పదవులు నిర్వహిస్తూ కూడా వైద్యసేవలందించిన బి.సి.రాయ్ సేవలను నాటి కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తూ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. ఏపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, (ట్రస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి మనిషి విజయం సాధించాలన్నా, ఏ పనిలో ముందుకు సాగాలన్నా ఆరోగ్యం ఉండాలని, అవసరాల మేరకైన ఆర్థిక పరిస్థితి ఉండాలని ఈ రెండు రంగాలకు సంబంధించిన నిపుణుల దినోత్సవం ఒకేరోజు కావడం విశేషమన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు మాట్టాడుతూ సమాజానికి ఉపకరించే కార్యక్రమాలన్నీ వాకర్స్ క్లబ్ నిర్వహిస్తుందని, సమాజం కోసం పనిచేసే వర్గాలను గౌరవించుకోవడం సాంప్రదాయంగా భావిస్తున్నామన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు కె.వి.రమణమూర్తి, గుడ్ల సత్యనారాయణ, గజల్స్ గాయకులు డాక్టర్ మంతిన వాసుదేవాచారి, మారుతీ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన మురళీధర్, వినియోగదారులు, మానవహక్కుల సంమ నేత డాక్టర్ గంజి ఎజ్రా, వాకర్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు బి.వి.రవిశంకర్, చలపాక సూర్యారావు, ఎస్.సంజీవరావు, గోలి సంతోష్,ఉమా, సింహాద్రి వేణుగోపాలం, గుడ్ల జగ్గారావు, మలిపెద్ది మల్లిబాబు తదితరులు ప్రసంగించారు.



**వైద్యులు, ఆడిటర్లకు సత్కారం...**

వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కొంచాడ సోవేశ్వరరావు, డాక్టర్ కె.పాండురంగారావు, డాక్టర్ మందుల మోహన్‌రావు, డాక్టర్ గురుగుబిల్లి ప్రమీల, డాక్టర్ ఆర్.మల్లేశ్వరరావు, ఆడిటర్లు ఐశె.రావు, విశ్వేశ్వరరావు, వివేక్‌లక్ష్మణ తదితరులను వాకర్స్ క్లబ్ ప్రతినిధులు దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన కసిపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు..ఈ సందర్భంగా స్థానిక ఫార్మాసిటీ, ఉక్కు నిర్వాసితుల ఎదుర్కొంటున్న సమస్యలు, ఏడుమెట్ల మర్రిపాలెం జంక్షన్ వద్ద ఇసుక యార్డ్ తరలింపు, టాటా ఆస్పత్రిలో స్థానికులకు ఉద్యోగాలు, ఏడాదిగా రేషన్ కార్డులు మంజూరు కాకపోవడం వంటి సమస్యలును చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది..ఈ సందర్భంగా బాబు గారు గాజువాక నియోజకవర్గం పార్టీ విశేషాలు అడిగి తెలుసుకున్నారు.. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు పక్షాన తెలుగుదేశం పార్టీ వాయిస్ బలంగా వినిపించాలని,గాజువాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు బాగా కష్టపడాలని సూచించారు.

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నూటికి నూరుశాతం ఘన విజయం సాధిస్తారని చంద్రబాబుతో కసిపల్లి అన్నారు.

# అక్రమ అరెస్టులపై నిరసన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ న్యాయవాది మానవ హక్కుల కార్యకర్త తీస్తా సేతల్వాద్, అల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకులు మహమ్మద్ జుబేర్, గుజరాత్ మాజీ డి.జి.పి శ్రీకుమార్, లను అక్రమ అరెస్టులను ఖండిస్తూ పౌర ప్రజాసంఘాల సమన్వయ కర్త పాత్రపల్లి చంద్రశేఖర్ అధ్యక్షతన విశాఖ లో ని జి.వి.యం.సి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మార్క్సిస్టు అధ్యయన కేంద్రం కన్వీనర్ జేవి సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ.లి

గుజరాత్ మారణకాండ బాధితుల పక్షాన పోరాటం చేస్తున్న మానవ హక్కుల కార్యకర్త తీస్తా సేతల్వాద్ ను, కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను బాహ్య ప్రపంచానికి తెలియజేస్తున్న అల్ట్ న్యూస్ ప్రతినిధి మహమ్మద్ జుబేర్ ను, అల్లర్ల సమయంలో అప్పటి డి.జి.పి గా వున్న శ్రీకుమార్ ను, ఐపిఎస్ అధికారి సంజయ్ బట్ లను, తక్షణమే బేషరతుగా విడుదల చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి యం.లక్ష్మి, ఐ.ఎఫ్. టు.యు రాష్ట్ర కార్యదర్శి యం. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ.ఆర్ యస్ యస్ కనుసన్నల్లో నడుస్తున్న మోడీ న్యాకత్వం లో వున్న కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య న్ని కూని చేస్తు రాజ్యాంగాం కల్పించిన హక్కు లను కాలరాస్తు నియంత్రుత్వ ఫాసిస్టు విధానాలతో యూరప్ లో హిట్లర్,ముసోలిన్ పరిపాలన తలపించే విధంగా పాలన కొనసాగిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పౌర ప్రజా సంఘాల నాయకులు పైడిరాజు, దేవిశ్రీ, పడాల గోవిందు,పద్మ, జ్ఞానంద్, రామ ప్రభు,రమణ, శ్రీను, నూకరాజు, రహిమాణ్, రాము, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన గాయకుడు త్రినాధరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాటకు ప్రాణం పోషిన అరుదైన గాయకుడు మారుపల్లి త్రినాధరావు అని జీవీఎంసి కమీషనరు డా. జి. లక్ష్మీశ లు ప్రశంసించారు. దొండపర్తి రైల్వే డీఆర్ఎం ఆఫీసు ఎదురుగా వున్న ఓ హెూటల్ లో ఎంటిఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 12 గంటల నిర్విరామ సినీ సంగీత విభావరి జరిగాయి. ఈ సందర్భంగా కమీషనర్ లక్ష్మీశ మాట్లాడుతూ తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మరాఠీ, ఒరియా వంటి 22 బాషల్లో చిత్ర గీతాలు ఆలపించిన త్రినాదరావు ఆదర్శ ప్రాయుడిగా నిలుస్తారన్నారు. సాంస్కృతిక రాజధానిగా ఖ్యాతి గాంచిన విశాఖలో కళలకు, కళాకారులకు కొదవులేదన్నారు. ప్రపంచంలో వున్న 500 బాషల్లో గీతాలు పాడి గతంలో గిన్నిస్ బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం కోసం త్రినాదరావు ప్రయత్నం చేయడం గర్వించ దగ్గర విషయమన్నారు.

కార్యక్రమంలో విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ ఖాన్, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థపాక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, కళా సంస్థల గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, వివిధ కళాకారులు జెఎంఆర్ నెహ్రూ, కందర్ప రాధ, ఎస్.ఎస్.ఎన్. రాజు, ఎమ్మెస్ మాధవ్, సిహెచ్ వి సత్యనారాయణ, రమేష్ పట్నాయక్ తదితరులు పాల్గొని గాయకుడు త్రినాదరావు ను ఘనంగా సత్కరించారు. తొలుత ఉదయం నుంచి రాత్రి వరకు 130 పాటలు రస రమ్యంగా ఆలపించి ప్రేక్షలు అందుకున్నారు. సీపీ రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, జ్యోతి, కందర్ప రాధ, ఎం. రమణి, లిఖిత, లక్ష్మీ సాత్విక, గీత తదితరులు త్రినాదరావు కు గాత్ర సహకారం అందించారు.

# ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో సాయిరెడ్డి జన్మదిన వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం ఉదయం టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద 75 వార్డు ఇంచార్జ్ గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి ) ఆధ్వర్యంలో వై.యస్.ఆర్.సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, గౌరవ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి జన్మదిన సందర్భంగా గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు చేతుల మీదగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం అనంతరం ఎమ్మెల్యే నాగిరెడ్డి గారు మాట్లాడుతూ విజయసాయి రెడ్డి గారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నుండి ఈ రోజు వరకు కూడా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఆయన రెండోసారి రాజ్యసభ సభ్యుడిగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో, విశాఖపట్నం క్యాపిటల్ రాజధాని ముఖ్య పాత్ర పోషించారు ఆయన ఈ పార్లమెంట్లో విశాఖ స్టీల్ప్లాంట్ విషయంలో గానీ అనేక మార్లు లాభాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు గాని చేయొద్దని రాజ్యసభలో ప్లే కార్డులు తో నిరసన ప్రదర్శించి విజయసాయి రెడ్డి గారికి ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర వ్యాప్తంగా ఈ మూడు సంవత్సరాలు చేసిన అభివృద్ధి పై ప్రజల్లో తీసుకెళ్ళడానికి కీలక పాత్ర వహిస్తున్నారు విజయసాయి రెడ్డి గారి బర్తే చేసుకోవడం మన అదృష్టం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన రెడ్డి, 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మర్రిపూడి పరదేశి, డీసీఎంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్న తల్లి, గొందేశ శ్రీనివాస్ రెడ్డి( బుజ్జి), యువ శ్రీ,గొందేశి రమణారెడ్డి ధర్మాలశ్రీనివాస్ రెడ్డి, సంపంగి ఈశ్వరరావు, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, అండి బోయిన అప్పారావు, ఏకుల వెంకటేష్, జెర్రిపోతుల సురేష్, ప్రదీప్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నూరు పాలెంలో బాదుడే బాదుడు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఈ రోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కశింకోట మండలంలోని,"కన్నూరు పాలెం, తీడ గ్రామాలలో" జరిగిన బాదుడే-బాదుడు కార్యక్రమంలో పాల్గొని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి"పీలా గోవింద సత్యనారాయణ .ఈ సందర్భంగా పెరిగిన నిత్యావసర, విద్యుత్, పెట్రోల్, డీజిల్ ధరలపై కరపత్రాలను పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ హాయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా NREGS ఉపాది హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.

# మోడీ రాకను నిరశిస్తూ నల్ల జెండాల ప్రదర్శన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 505రోజుల నుండి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు అనుకూలంగా దూకుడుగా వ్యవహరిస్తున్నది. రేపు 4వ తేదీన విశాఖపట్నంకు ప్రధాన మంత్రి మోడీ గారు వస్తున్ననట్లు ప్రకటనలు వచ్చాయి. ఈ సందర్భంగా విశాఖ ప్రభుత్వరంగ ఉద్యోగులు కార్మికులు, ప్రజలు వారికి నిరసన తెలియజేయాలని 1 నుండి 4వ తారీఖువరకు నల్ల జెండాలు ప్రదర్శించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు నిచ్చింది. దీనిలో భాగంగానే జివియంసి గాంధీ విగ్రహం వద్ద నల్ల జెండాలతో ప్రదర్శన మరియు నరేంద్రమోడీ గో బ్యాక్ బేనరును ప్రదర్శించడం జరిగింది.

మోడీ ఎన్నికల ప్రచారంలో సం?రానికి 2కోట్లులు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోనికి వచ్చారు. ఇప్పటికి వారీ హామీ ప్రకారం 14కోట్లు ఉద్యోగాలు ఇవ్వాలి. ఒక్క ఉద్యోగం అయిన ఇవ్వకపోగా ఉన్న

ఉద్యోగాలు ఊడగొట్టే చర్యలకు మోడీ ప్రభుత్వం పూనుకుంది. గతంలో విశాఖపట్నం పోర్టులో 18వేల మంది

ఉద్యోగులు పనిచేసేవారు. నేడు 3500మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. బిహెచ్‌పివిలో 4వేల మంది ఉద్యోగులు

ఉండేవారు. ఇప్పుడు బిహెచ్ఇఎల్ అయిన తరువాత 1000మందే పనిచేస్తున్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో 10వేల మంది ఉండేవారు. ఇప్పుడు 3వేల మందే పనిచేస్తున్నారు. హిందుస్థాన్ జింక్ 1500మంది ఉద్యోగులు ఉండేవారు. దీనిని అమ్మేసారు. ఎవరికి ఉద్యోగాలు లేవు. నేవల్ డాక్‌యార్డ్, రక్షణ రంగంలో ఉద్యోగాలు తగ్గిపోయాయి. ఎల్ఐసి, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, రైల్వే వివిధ రంగాల్లో ప్రభుత్వ లెక్కలు ప్రకారం 60లక్షల ఖాళీగా వున్నాయి. ఒక్క

ఉద్యోగం కూడా ఇవ్వటం లేదు. ఇప్పుడు స్టీల్‌ప్లాంట్‌ని అమ్మేసి వున్న ఉద్యోగాలు తీసివేయాలని మోడీ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నది. కనుక ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వరంగ పరిశ్రమల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నల్ల జెండాల ప్రదర్శన చేపట్టడం జరిగింది. 4వ తేదీ వరకు జరిగే నల్ల జెండాల ప్రదర్శనల్లో ఉద్యోగులు, కార్మికులు యావన్మంది పాల్గొవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, విశాఖ పోర్టు యూనియన్ గౌ. అధ్యక్షులు జె.వి.సత్యనారాయణమూర్తి, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్. జ్యోతీశ్వరరావు, సిఎఫ్‌టియుఐ నాయకులు లక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్ కంట్రోల్ షుగర్-హై బీపీ, కిడ్నీ స్టోన్ సమస్యలు ఉన్నవారు బొప్పాయి పండు తినకండి!



బొప్పాయి పండు లేదా పరిందికాయ పండు అయిన తర్వాత తియ్యగా ఉండటమే కాకుండా ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి ఆరోగ్యానికి బహుళ ప్రయోజనకారి అనేది అందరికీ తెలిసిన విషమే. కానీ కిడ్నీలో రాళ్లు ఉన్నవారు, గుండె కొట్టుకోవడం సమస్య ఉన్నవారు, గర్భిణీలు మాత్రమే ఈ పండును తినకపోవడమే ఉత్తమం.

చలికాలమైనా, వేసవికాలమైనా, వర్షాకాలమైనా.. అన్ని కాలాల్లో ఎక్కడ చూసినా సులభంగా లభించే పండ్లు అరటి పండ్లు, రెండవది పరంగి పండు లేదా బొప్పాయి పండు. ముఖ్యంగా పండిన పరంగి పండ్లను మార్కెట్‌లో చూస్తే నోరూరుతుంది!

ఎందుకంటే అది మనకు చాలా రుచిగా ఉంటుంది. ఈ పండును పిల్లలు, పెద్దలు కూడా ఇష్టపడి తింటారు. పోషక విలువలు పుష్కలంగా ఉన్న ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వైద్యులు కూడా చెబుతున్నారు. ఉదాహరణకు, హృదయ సంబంధ వ్యాధులను నివారించడం, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడం, రక్తపోటు నివారించడం మరియు కంటి సమస్యలను నివారించడం. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ పండు, కాయలు మాత్రమే కాదు, చెట్టు ఆకులలో కూడా ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయి. బొప్పాయి ఆకులు ప్రధానంగా డెంగ్యూ జ్వరంతో పోరాడి శరీరంలో ప్లేట్ లెట్ కౌంట్ ను పెంచుతాయి. మొత్తంమీద, ఈ వేగన్ పండును తినడం వల్ల మన శరీరంలోని అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయవచ్చు. అయితే అన్ని ప్రయోజనాలతో కూడిన ఈ పండును కొంతమంది మాత్రం తినడానికి వీలులేదు! ఇంతకీ అది ఎవరు? వారు ఈ పండుకు ఎందుకు దూరంగా ఉండాలి?

కిడ్నీ స్టోన్ సమస్య ఉన్న వారు కిడ్నీలో రాళ్లు లేక కిడ్నీ రాళ్లతో బాధపడేవారికి ఆ బాధ ఎలా ఉంటుందో వారికే తెలుసు! విపరీతమైన నొప్పి కాకుండా మూత్రనాళంలో నొప్పి, మూత్రంలో రక్తం పోవడం వంటి సమస్య కనిపిస్తే, అటువంటి సమస్యలు తీవ్రమవుతాయి. కాబట్టి, ఈ సమస్య ఉన్నవారు తమ ఆహారం విషయంలో వీలైనంత జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి. ముఖ్యంగా కిడ్నీ స్టోన్ సమస్య ఉన్నవారు బొప్పాయికి దూరంగా ఉండాలి!

పండులో విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఎక్కువగా ఉండటం దీనికి ప్రధాన కారణం. బొప్పాయి పండులో ఉండే విటమిన్ సి కంటెంట్ మూత్రపిండాలలో కాల్షియం ఆక్సలేట్ సమ్మేళనం ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు అంటున్నారు! దీంతో కిడ్నీలో రాళ్లు దట్టంగా పెరిగి మూత్రనాళంలో నొప్పి వచ్చే ప్రమాదం ఉంది.

గర్భిణీ స్త్రీలు ఈ పండుకు దూరంగా ఉండాలి ఈ పండ్లలో 'పాపాయిన్' ఉండటం వల్ల గర్భిణుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రసూతి వైద్యులు కూడా దీని గురించి హెచ్చరిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు ఈ పండుకు దూరంగా ఉంటే మంచిది. మరీ ముఖ్యంగా, మీరు గర్భధారణ సమయంలో ఈ పండును తీసుకుంటే, మీకు పిండం చెడుగా అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది. పుట్టినప్పుడు కూడా శిశువులో పుట్టుకతో వచ్చే లోపాలు కనిపిస్తాయని కూడా వారు చెబుతున్నారు. సగం పండు, ముఖ్యంగా సగం మాగిన పండు తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలలో ఈ సమస్యలు ఎక్కువ వచ్చే ప్రమాదం ఉంది.

అబార్షన్‌కు కారణం కావచ్చు! ఇప్పటికే చెప్పినట్లుగా, గర్భిణీ స్త్రీలు పండు తినకుండా ఉంటే మంచిది. మీరు గమనిస్తే, ప్రధానంగా ఈ పండ్ల విత్తనాలలో గర్భాశయ సంకోచానికి దారితీసే కారకాలు ఉన్నాయి! అందువల్ల మీరు డెలివరీకి ముందు ప్రసవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది, గర్భస్రావం అయ్యే ప్రమాదం ఎక్కువ. అందుకే, అనవసరంగా అన్ని సమస్యలను కొని తెచ్చుకోవడం కంటే గర్భధారణ సమయంలో ఈ పండును తినకపోవడమే మేలు!

అలెర్జీ సమస్యకు కారణం కావచ్చు! కొంతమందికి పీలింగ్ లేదా మిల్కీ సొల్యూషన్ వంటి అలర్జీ సమస్య ఉండవచ్చు. కాబట్టి, ఈ పండును తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మరికొందరికి ఈ పండును తీసుకోవడం వల్ల కొన్ని చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

షుగర్ వ్యాధి ఉన్నవారు... రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా నియంత్రించబడకపోతే, ఈ పండుకు దూరంగా ఉండటం మంచిది. కొన్నిసార్లు ఎక్కువ మొత్తంలో కూరగాయలు తినే వ్యక్తులు అధిక రక్తంలో చక్కెర స్థాయిని కలిగి ఉంటారు, ఇది వారి ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండ్లను తీసుకోవడంతో జాగ్రత్తగా ఉండాలి.

హెచ్‌బిపి, గుండె సమస్యలు ఉన్నవారు... మీరు హృదయ సంబంధ సమస్యలకు చికిత్స పొందుతున్నట్లయితే లేదా మీకు హెచ్‌బిపి సమస్య ఉన్నట్లయితే, ఈ పండుకు దూరంగా ఉండటం ఉత్తమం. దీని కారణంగా హృదయ స్పందన రేటు పెరుగుతుంది.

## అన్నం ఇలా తింటే.. గ్యాస్ ట్రబుల్ రాదు..!



పొట్ట ఆరోగ్యంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం. కడుపులో ప్రాబ్లమ్ ఉంటే.. శారీరకంగానే కాదు.. డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి వంటి అనేక రకాల మానసిక సమస్యలు ఉబ్బంది పెడతాయి. కడుపులో సమస్యల కారణంగా.. అనేక చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పొట్ట ఆరోగ్యంగా లేకపోతే.. కొన్ని ఆటో ఇమ్యూన్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సమస్యల కారణంగా.. క్రోన్'స్ వ్యాధి, పెద్ద ప్రేగులలో వాపు, ఎండోక్రైన్ వ్యవస్థలో సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కడుపును ఆరోగ్యంగా ఉంచుకోవాలి. పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలను దూరం చేసుకుంటే చాలు.

ప్రముఖ పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ రుజుతా దివేకర్ పొట్ట ఆరోగ్యాన్ని పెంచడానికి కొన్ని సూచనలు చేస్తూ.. ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ షేర్ చేశారు. మన కిచెన్‌లో, వంటల్లో వాడే కొన్ని వస్తువులు తీసుకుంటే.. గట్ హెల్త్ కాపాడుకోవచ్చని అంటున్నారు.

**అన్నం తినండి..** అన్నం తింటే పేగు ఆరోగ్యం మెరుగుపడుతుందని డా.రుజుతా దివేకర్ అన్నారు. కడుపులో సమస్య ఉన్నవారు ముడి బియ్యంతో వండిన అన్నంలో నెయ్యి, ఉప్పు వేసి తింటే మంచిదని అన్నారు. అన్నంలో రైస్‌లో ప్రీబయోటిక్ లక్షణాలు ఉన్నాయి, ఇవి కడుపులో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని తయారు చేస్తాయి. కడుపు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజూ అన్నం తినాలని డా.రుజుతా దివేకర్ అన్నారు. అన్నం ఇలా తింటే గ్యాస్, అజీర్తి సమస్యలు రావు.

**కూరగాయల పెరుగు పచ్చడి..** యాంటీ ఆక్సిడెంట్స్, నీరు ఎక్కువగా ఉండే కూరగాయలు జీర్ణాశయ ఆరోగ్యాన్ని కాపాడతాయని డా.రుజుతా దివేకర్ సూచించారు. గుమ్మడికాయ, సొరకాయ, పొట్లకాయతో చేసిన పెరుగు పచ్చడి వారానికి ఒకసారైనా తింటే.. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు.

**వ్యాయామం..** వ్యాయామం చేయడం వల్ల కడుపులో గ్యాస్ సమస్య తగ్గుతుందని డా.రుజుతా దివేకర్ అన్నారు. పని చేసేప్పుడు ఒకేచోట కూర్చోకుండా.. ప్రతి గంటకు 3 నిమిషాల పాటు నిలబడాలని ఆమె సిఫార్సు చేశారు. ఎందుకంటే గ్యాస్ సమస్య పాదాల మధ్యలో మొదలవుతుంది, ఇది క్రమంగా శరీరమంతా వ్యాపిస్తుంది. గ్యాస్ సమస్యకు దూరంగా ఉండాలంటే.. చురుకుగా ఉండాలని సూచించారు.

**ప్రశాంతంగా నిద్రపోండి..** కడుపు ఆరోగ్యంగా ఉండాలంటే.. ప్రతిరోజూ తగినంత నిద్రపోవడం చాలా అవసరమని పోషకాహార నిపుణులు అంటున్నారు. పగలు నిద్రపోయి, రాత్రి మెలకువగా ఉండేవారికి.. కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే.. ప్రతి రోజూ సుమారు 7 నుంచి 8 గంటల ప్రశాంతమైన నిద్ర అవసరం.

**అన్నం ఇలా తింటే.. గ్యాస్ ట్రబుల్ రాదు..!** పొట్ట ఆరోగ్యంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం. కడుపులో ప్రాబ్లమ్ ఉంటే.. శారీరకంగానే కాదు.. డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి వంటి అనేక రకాల మానసిక సమస్యలు ఉబ్బంది పెడతాయి. కడుపులో సమస్యల కారణంగా.. అనేక చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పొట్ట ఆరోగ్యంగా లేకపోతే.. కొన్ని ఆటో ఇమ్యూన్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సమస్యల కారణంగా.. క్రోన్'స్ వ్యాధి, పెద్ద ప్రేగులలో వాపు, ఎండోక్రైన్ వ్యవస్థలో సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కడుపును ఆరోగ్యంగా ఉంచుకోవాలి. పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలను దూరం చేసుకుంటే చాలు.

ప్రముఖ పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ రుజుతా దివేకర్ పొట్ట ఆరోగ్యాన్ని పెంచడానికి కొన్ని సూచనలు చేస్తూ.. ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ షేర్ చేశారు. మన కిచెన్‌లో, వంటల్లో వాడే కొన్ని వస్తువులు తీసుకుంటే.. గట్ హెల్త్ కాపాడుకోవచ్చని అంటున్నారు.

**అన్నం తినండి..** అన్నం తింటే పేగు ఆరోగ్యం మెరుగుపడుతుందని డా.రుజుతా దివేకర్ అన్నారు. కడుపులో సమస్య ఉన్నవారు ముడి బియ్యంతో వండిన అన్నంలో నెయ్యి, ఉప్పు వేసి తింటే మంచిదని అన్నారు. అన్నంలో రైస్‌లో ప్రీబయోటిక్ లక్షణాలు ఉన్నాయి, ఇవి కడుపులో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని తయారు చేస్తాయి. కడుపు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజూ అన్నం తినాలని డా.రుజుతా దివేకర్ అన్నారు. అన్నం ఇలా తింటే గ్యాస్, అజీర్తి సమస్యలు రావు.

**కూరగాయల పెరుగు పచ్చడి..** యాంటీ ఆక్సిడెంట్స్, నీరు ఎక్కువగా ఉండే కూరగాయలు జీర్ణాశయ ఆరోగ్యాన్ని కాపాడతాయని డా.రుజుతా దివేకర్ సూచించారు. గుమ్మడికాయ, సొరకాయ, పొట్లకాయతో చేసిన పెరుగు పచ్చడి వారానికి ఒకసారైనా తింటే.. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు.

**వ్యాయామం..** వ్యాయామం చేయడం వల్ల కడుపులో గ్యాస్ సమస్య తగ్గుతుందని డా.రుజుతా దివేకర్ అన్నారు. పని చేసేప్పుడు ఒకేచోట కూర్చోకుండా.. ప్రతి గంటకు 3 నిమిషాల పాటు నిలబడాలని ఆమె సిఫార్సు చేశారు. ఎందుకంటే గ్యాస్ సమస్య పాదాల మధ్యలో మొదలవుతుంది, ఇది క్రమంగా శరీరమంతా వ్యాపిస్తుంది. గ్యాస్ సమస్యకు దూరంగా ఉండాలంటే.. చురుకుగా ఉండాలని సూచించారు.

ప్రశాంతంగా నిద్రపోండి..

కడుపు ఆరోగ్యంగా ఉండాలంటే.. ప్రతిరోజూ తగినంత నిద్రపోవడం చాలా అవసరమని పోషకాహార నిపుణులు అంటున్నారు. పగలు నిద్రపోయి, రాత్రి మెలకువగా ఉండేవారికి.. కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటాయని డా. రుజుతా దివేకర్ అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే.. ప్రతి రోజూ సుమారు 7 నుంచి 8 గంటల ప్రశాంతమైన నిద్ర అవసరం.

## మీ జుట్టు రంగు ఫేడ్ అవ్వకుండా ఈ చిట్కాలను ఇంట్లోనే ప్రయత్నించండి



హెయిర్ కలరింగ్ జుట్టు యొక్క మెరుపును పెంచుతుంది మరియు మీరు ఒక శుభకార్యంలో లేదా ఆఫీస్, లేదా ఒక సమూహంలో ప్రత్యేకంగా కనబడేలా చేస్తుంది. ఆకుపచ్చ, నీలం, ఎరుపు వంటి జుట్టు రంగులు జుట్టు అందాన్ని పెంచుతాయి. హెయిర్ కలర్స్ తో నెలంతా మెరిసిపోవాలంటే కలర్ ఫేడ్ అవ్వకుండా కాపాడుకోవాలి. మీరు మీ జుట్టు రంగును ఎక్కువ కాలం రిఫ్రెష్‌గా ఉంచాలనుకుంటే, ఈ చిట్కాలను అనుసరించండి.

జుట్టు రంగు ఎంతకాలం ఉంటుంది? సాధారణంగా హ్యారీకట్ ఎంతకాలం కొనసాగుతుంది అనే ప్రశ్న మీకు ఉంటే, అది మీరు ఉపయోగించే రంగు మరియు మీ జుట్టుపై ఆధారపడి ఉంటుంది. మీరు సెమీ-పర్మనెంట్ హెయిర్ కలర్ ఉపయోగిస్తే, అది ఒకటిన్నర నెలల వరకు ఉంటుంది. కానీ జుట్టు చిట్లినా లేదా పాడైపోయినా అది కొద్దికాలం పాటు ఉంటుంది. మీరు పర్మనెంట్ హెయిర్ కలర్ ఉపయోగిస్తే దాదాపు ఆరు నెలల వరకు ఉంటుంది. మీ జుట్టు యొక్క ఆకృతి మరియు మీ జుట్టు యొక్క సహజ రంగు అది ఎంతకాలం కొనసాగుతుంది అనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీకు చీలిక జుట్టు ఉంటే, రంగు త్వరగా వాడిపోతుంది. కొందరిలో హెయిర్ పిగ్మెంట్ మాలిక్యులర్ సైజు వల్ల త్వరగా మాయమవుతుంది. ఎర్రటి జుట్టు రంగు త్వరగా వెళ్లిపోతుంది. పింక్ రంగు అస్పష్టమైన జుట్టు నారింజ రంగులోకి మారవచ్చు. హెయిర్ కలర్ ఎక్కువసేపు ఉండాలంటే ఏం చేయాలనే దానిపై చిట్కాలు క్రింద ఉన్నాయి.

1.చర్మానికి మెరుపు చికిత్స ఇవ్వండి మీ జుట్టుకు నిగనిగలాడే రూపాన్ని అందించడానికి, సెమీ-పర్మనెంట్, స్పష్టమైన పూత రంగులను ఎంచుకోండి. ఇది జుట్టును మెరిసేలా చేస్తుంది మరియు ముందుగా సెట్ చేయబడిన శాశ్వత రంగును లాక్ చేస్తుంది. ఇది మీ జుట్టు రంగును రిఫ్రెష్ చేయడానికి ఒక చికిత్స. ఇది అమ్మోనియాను కలిగి ఉండదు మరియు కొన్ని జుట్టు రంగు నుండి భిన్నంగా ఉంటుంది మరియు తరచుగా ఉపయోగించడం కోసం సురక్షితంగా ఉంటుంది. మీరు దీన్ని ఇంట్లో చేయవచ్చు. ఇది మీ జుట్టు యొక్క మెరుపును పెంచుతుంది. జుట్టు నిస్తేజంగా కనిపించదు.

2. తరచుగా స్నానం చేయడం కొంతమంది వారానికి నాలుగు సార్లు చేస్తారు. కానీ హెయిర్ కలరింగ్ తర్వాత జుట్టుకు పదే పదే తలస్నానం చేస్తే జుట్టు రంగు త్వరగా వాడిపోతుంది. అలాగే, జుట్టును తరచుగా కడగడం వల్ల జుట్టు రఫ్ గా మారుతుంది, ఇది చీలికకు దారితీస్తుంది, ఇది రంగును బహిర్గతం చేస్తుంది. మీరు వారానికి రెండుసార్లు రంగు వేస్తే మంచిది.

3. జుట్టు అడుగు భాగంలో కన్సీలర్ ఉపయోగించండి ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల హెయిర్ కన్సీలర్లు అందుబాటులో ఉన్నాయి. ఇది కొన్నిసార్లు అవసరమైన సమయాల్లో మిమ్మల్ని కాపాడుతుంది. జుట్టు పెరగడానికి రీ-డైయింగ్‌కు బదులుగా మీరు హెయిర్ కన్సీలర్‌లను ఉపయోగించవచ్చు. అయితే, ఇది శాశ్వతమైనది కాదు, కానీ షాంపూ లేదా నీరు త్రాగేటప్పుడు ఇది మసకబారుతుంది.

4. మురికిని బయటకు తీయండి మీ జుట్టు మరియు తలపై ఉండే మురికి, చుండ్రు మరియు రసాయనాలు పేరుకుపోవడం వల్ల మీ జుట్టు రంగులు నిస్తేజంగా మారుతాయి. దీని నుండి ఉపశమనం పొందడానికి మరియు మీ జుట్టు రంగును ప్రకాశవంతం చేయడానికి మంచి షాంపూ లేదా డిటాక్స్ ఉత్పత్తిని ఉపయోగించండి. వెంట్రుకలు మరియు శిరోజాలను తొలగించడానికి, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను అదే మొత్తంలో నీటిలో కలిపి కడిగేయవచ్చు. అయితే వెంటనే రంగు వేసుకున్న జుట్టుకు క్లారిఫై షాంపూని ఉపయోగించకండి, దీని వల్ల రంగు త్వరగా వాడిపోతుంది.

5. క్రాన్బెర్రీ జ్యూస్ ఉపయోగించండి కాన్‌బెర్రీ జ్యూస్‌ని ఇంట్లోనే మీ హెయిర్ కలర్ చేయడానికి ఉపయోగించవచ్చు. కాన్బెర్రీ రసంలో జుట్టు కడగాలి. మీరు రెడ్ హెయిర్ కలర్ వేసుకున్నా, మీ జుట్టు ఆకర్షణీయంగా మరియు మెరిసేలా చేస్తుంది.

6. జుట్టుకు కాఫీ..! మీరు మీ జుట్టులో ఎటువంటి రసాయనాలను ఉపయోగించకూడదని మీరు అనుకుంటే, మీ గోధుమ రంగు జుట్టును తాజాగా ఉంచడానికి కాఫీని ఉపయోగించండి. బ్లాక్ కాఫీతో మీ జుట్టును శుభ్రం చేసుకోండి. కాఫీ జుట్టు రంగును ముదురు చేస్తుంది.

7. షాంపైన్ ఉపయోగించండి సగం..! షాంపైన్ జుట్టుకు ఉపయోగించవచ్చా అని ఎవరైనా ఆశ్చర్యపోవచ్చు. అవును.. జుట్టును షాంపైన్‌లో నానబెట్టినట్లయితే, రాగి జుట్టు మరింత గోల్డెన్ టోన్‌గా కనిపిస్తుంది. షాంపైన్ జుట్టు రాలడాన్ని నిరోధించడమే కాదు. అయితే షాంపైన్‌ను మీ జుట్టుపై ఎక్కువసేపు ఉంచవద్దు. చాలా షాంపైన్ జుట్టును అలాగే ఉంచుతుంది మరియు ఆల్కహాల్ జుట్టును పొడిగా చేస్తుంది.

8. హెన్నా పెట్టండి సురక్షితమైన పద్ధతి జుట్టుకు హెన్నా. మీ తెల్ల జుట్టుకు రంగు వేయడానికి ఇది సహజమైన మార్గం. మీరు మీ జుట్టుకు బ్రౌన్ లేదా ముదురు ఎరుపు రంగు వేసుకుంటే, హెన్నాను ఉపయోగించడం వల్ల హెయిర్ కలర్ ఎక్కువ కాలం ఉంటుంది. కానీ గోరింట ఒక మెటాలిక్ డై, ఇది ఇతర రంగులతో కలపదు మరియు మొదటి కోడి తర్వాత మీరు వేరే రంగును ఉంచలేరు.

9. రంగు రిఫ్రెష్ హెయిర్ మాస్క్ జుట్టుకు రంగు వేయడానికి ఉత్తమ మార్గాలలో హెయిర్ మాస్క్ ఒకటి. ఇది అనేక విధాలుగా అందుబాటులో ఉంది. ఇది మీ జుట్టు యొక్క రంగును పునరుద్ధరించడానికి మరియు రంగును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రసాయన రంగుల కంటే తక్కువ హానికరం. చాలా మందికి తమ జుట్టును ఎలా రిఫ్రెష్ చేయాలో మరియు రంగు వేసిన జుట్టును ఎలా నిర్వహించాలో తెలియదు. జుట్టు రంగు ఎక్కువసేపు ఉండేలా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. దీన్ని చేయడానికి సులభమైన మార్గం

రంగు జుట్టును ఎలా నిర్వహించాలి? 1 అన్నింటిలో మొదటిది, మీ జుట్టును ఎప్పుడూ వేడి నీటిలో కడగకూడదు. ఇది జుట్టు రంగు వాడిపోయేలా చేస్తుంది. కాబట్టి మీ జుట్టును కడగడానికి చల్లని నీటిని ఉపయోగించండి. 2. ఇంతకు ముందు వివరించిన విధంగా తరచుగా జుట్టుకు తలస్నానం వద్దు, వారానికి రెండుసార్లు హెయిర్ డ్రైయింగ్ చేయడం వల్ల జుట్టు మొద్దుబారదు మరియు జుట్టు మరింత గరుకుగా మారుతుంది. 3. హెయిర్ కలరింగ్ తర్వాత, హెయిర్ లేదా హెయిర్ షాంపూ ఉత్పత్తుల కోసం సల్ఫేట్ లేని షాంపూని ఉపయోగించండి. ఈ ఉత్పత్తులు 'కలర్ సేఫ్' అని లేబుల్ చేయబడ్డాయి. 4. హెయిర్ డ్రైకి హీట్ స్టైలింగ్ మరొక కారణం. జుట్టును స్టైలింగ్ చేసేటప్పుడు, దాని నుండి వెలువడే వేడి జుట్టును తగ్గించడమే కాకుండా, జుట్టుకు రంగును కూడా ఇస్తుంది. కాబట్టి బ్లో డ్రైయింగ్ మరియు హీటింగ్ పరికరాలకు బదులుగా చల్లని గాలి డ్రైయర్లను ఉపయోగించండి. అవసరమైనప్పుడు మాత్రమే కర్లర్ మరియు స్ట్రెయిట్‌నర్ వంటి హీట్ స్టైలింగ్ సాధనాలను ఉపయోగించండి. 5. వీలైనంత వరకు స్విమ్మింగ్ పూల్‌లను నివారించండి మరియు క్లోరినేటెడ్ నీటితో జుట్టు రంగు వేయండి. 6. మీ జుట్టుకు మళ్లీ రంగు వేయడానికి బదులుగా, కలర్ డిపాజిటింగ్ ఉత్పత్తిని ఉపయోగించండి. ఇందులో రంగు కూడా ఉంటుంది. ఇది జుట్టుకు రంగు వేయడం కంటే రంగు యొక్క రంగును ముదురు చేస్తుంది. 7. సూర్యుని యొక్క తీవ్రమైన కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టును కూడా దెబ్బతీస్తాయి. కాబట్టి మీ జుట్టును ఎండ నుండి కాపాడుకోండి. లేకపోతే, సూర్య కిరణాలు మీ జుట్టును పొడిగా మరియు వాడిపోయేలా చేస్తాయి. ఎండలో బయట నడుస్తుంటే స్కార్ఫ్ మరియు క్యాప్ ధరించండి.

## కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారా.. అయితే వీటిని అస్సలు ఆహారంగా తీసుకోకండి..!



కిడ్నీ అనేది శరీరానికి అతి ముఖ్యమైన అవయవం. ఇది ఆరోగ్యంగా ఉండడం శరీరానికి చాలా ముఖ్యం. ఇవి శరీరంలో ప్రధాన క్రియ అయిన వ్యర్థాలను తొలగించేందుకు దోహదపడుతుంది. మూత్రాన్ని ఉత్పత్తి చేయడంతో పాటు, రక్తపోటును సజావుగా నిర్వహించే హార్మోన్లను స్రవిస్తుంది. ప్రస్తుతం చాలా మందిలో ఇవి దెబ్బతింటున్నాయి. కిడ్నీని నేరుగా దెబ్బతీసే కొన్ని ఆహారపదార్థాలు ఉన్నాయని ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు అబ్రార్ ముల్తానీ అంటున్నారు. కలుషిత ఆహారం, ఆధునిక జీవన శైలి కారణంగా కిడ్నీలో కిడ్నీ ఇన్ఫెక్షన్, కిడ్నీ స్టోన్, కిడ్నీ క్యాన్సర్ మొదలైన సమస్యలు వస్తున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

**మూత్రపిండాలు శరీరంలో చేసే పనులు..!** మూత్రం ద్వారా శరీరంలోని వ్యర్థాలను తొలగించేందుకు కిడ్నీలు పని చేస్తాయి. కిడ్నీ సమస్యలు తొలిదశలో గుర్తించిన ఆహారంపై ప్రత్యేక శ్రద్ధవహించడం చాలా మంచిది. లేకపోతే తీవ్ర సమస్యగా మారే అవకాశాలున్నాయని నిపుణులు తెలుపుతున్నారు. ఈ సమస్య నుంచి విముక్తి పొందడానికి డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తుంది.

**మూత్రపిండాల వైఫల్యం సంకేతాలు:**

ఆకలి లేకపోవడం, శరీరంపై వాపు, చలి పెరగడం, చర్మంపై దద్దుర్లు, మూత్ర విసర్జనలో ఇబ్బంది, చిరాకు.

**కిడ్నీకి హాని కలిగించేవి ఇవే..!**

**1. వైన్:** ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే అవకాశాలున్నాయి. ఇది కిడ్నీలపై నేరుగా ప్రభావం చూపి వాటి పనితీరులో సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. అంతేకాకుండా మెదడుపై ప్రభావం చూపే అవకాశాలున్నాయని నిపుణులు పేర్కొన్నారు.

**2. ఉప్పు:** ఉప్పులో సోడియం స్థాయి అధికంగా ఉంటుంది. అయితే ఉప్పును ఆహారంలో ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో ద్రవం మొత్తాన్ని పెంచుతుంది. దీని కారణంగా కిడ్నీపై ఎక్కువ ఒత్తిడి పెరుగుతుంది.

**3. పాల ఉత్పత్తులు:** పాలు, చీజ్, జున్ను, వెన్న వంటి పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకోవడం కిడ్నీకి మంచిది కాదు. పాల ఉత్పత్తుల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల కిడ్నీలు దెబ్బతింటాయి.

**4. రెడ్ మీట్:** రెడ్ మీట్‌లో ప్రొటీన్లు చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే మన శరీరానికి ప్రొటీన్లు కూడా అవసరం. కానీ ఇవి అతిగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది.

## ఎలాంటి రోగాలనైన నయం చేసే గుణాలో ఇందులో ఉన్నాయి..!



ప్రకృతిలో చాలా రకాల ఔషధ మొక్కలు లభిస్తాయి. ఇవి శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా బాడీకి మంచి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఆకు కూరలు తింటే శరీరానికి వచ్చే ఫలితాలు అన్నో..ఇన్నో కావు. అయితే అటువంటి కూరల్లో పొన్నగంటి కూర ఒకటి. ఇది ఆకు పచ్చ రంగును కలిగి ఉన్న సాధరమైన ఒక ఆకు మాత్రమే.. ఇందులో శరీరాన్ని దృఢ పరిచేందుకు చాలా రకాల పోషకాలు కలిగి ఉంటాయి.

**ఈ ఆకు కూర వల్ల శరీరానికి చాలా లాభాలు:** వానా కలంలో లభించే ఆకు కూరల్లో శరీరాన్ని శక్తి వంతం చేసే వాటిలో ఇది ఒకటి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, రైబో ఫ్లేవిన్, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, జింక్ వంటి పోషకాలుంటాయి. ఇవి బరువును తగ్గించడానికి కృషి చేస్తాయి. అంతేకాకుండా ఇది శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యల నుంచి సంరక్షించి.. దయాన్ని మెరుగుపరుతుంది. ఇందులో ఉండే పోషక విలువలు.. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదపడతాయి. ముఖ్యంగా పొన్నగంటి కూర శరీరంలో రక్తాన్ని శుభ్రం చేసి, జీర్ణ శక్తిని పెంచుతుంది. ఈ కూర తినే క్రమంలో తప్పకుండా ఆయుర్వేద వైద్యుల సలహా ప్రకారమే తీసుకోవాలని పలువురు నిపుణులు తెలుపుతున్నారు. దీనిని అతిగా తినడం వల్ల మలబద్ధకం సమస్యలు వచ్చే అవకాశాలుంటాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**వీటిపై ఇన్‌స్టట్ ప్రభావం:** పొన్నగంటి కూరను తినడం వల్ల పైత్యం, జ్వరం వంటి సమస్యలు తొలగిపోతాయి. ఈ కూరను క్రమం తప్పకుండా తినడం వల్ల చర్మవ్యాధులు నయమవుతాయి. అంతేకాకుండా వీర్య కణాల సమస్యతో బాధపడుతున్న వారికి ఔషధంగా పని చేస్తుంది. దీని కోసం రోజూ ఒక టీ స్పూన్ ఈ ఆకు రసం తీసుకుని.. వెల్లుల్లిని కలిపి తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక దగ్గు వంటి సమస్యలు నయమవుతాయి. అంతేకాకుండా చూపును మెరుగుపరచడానికి ఎంతగానో దోహదపడుతుంది. ఆకులో ఉండే గుణాలు వైరల్ ఇన్ ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. జీవక్రియలో ఉండే లోపాలను తొలగిస్తుంది.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం మంజూరు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం భీమిలి నియోజకవర్గం జీవియంసీ 6వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇళ్ల పట్టాలు పంపిణీ చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ ఇంటి స్థలం మంజూరు అయిన ప్రతి లబ్ధిదారుడు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. మధురవాడ 6వ వార్డులో సుమారు 3,372 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో విలువైన ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేసి అందిస్తున్నట్లు చెప్పారు. వచ్చే మూడు వారాలలో ఆ స్థలాల్లో ఇంటి నిర్మాణం ప్రారంభించి, వచ్చే ఏడాదికల్లా అందరూ గృహ ప్రవేశాలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్ళు సొంతంగా, నచ్చినట్టు నిర్మాణం చేసుకోవాలని, అదే విధంగా ఇంటి నిర్మాణాలకు కూడా ప్రభుత్వం సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన అనంతరం రెండు లేదా మూడు వారాల్లో ఇల్లు నిర్మించుకోవడానికి వీలుగా అక్కడ మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైన అర్హత కలిగిన లబ్ధిదారులు ఉన్నట్లయితే సమీపంలో ఉన్న వార్డు సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని, వాటిని పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

అనంతరం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల కళ నెరవేర్చేందుకు పట్టణాలలో పేదలకు ఇళ్ళ నిర్మాణాలకు ప్రణాళిక రూపొందించారని అన్నారు. భీమిలి నియోజకవర్గంలో సుమారు 13 వేల వరకు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాసంకల్పయాత్రలో జగనన్న ఇచ్చిన హామీలలో 95 శాతం పూర్తిచేసారని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమం, అభివృద్ధి మన రాష్ట్రంలో జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో అక్క చెల్లెళ్ల పేరు మీద ఇళ్ల పట్టాలను కేటాయించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవిఎంసి కమిషనరు లక్ష్మీ షా, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, రెవిన్యూ, జీవియంసీ అధికారులు, నియోజకవర్గ కార్యకర్తలు, వార్డు కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆషాఢం కొత్త దంపతులను ఎందుకు కలువనివ్వరు?



ఆషాఢం వచ్చిందంటే కొత్తగా పెళ్లయిన జంటకు తంటే !! ఎందుకంటే ఆషాఢమాసంలో వారిని కలిసి ఉండనివ్వరు. కొత్తగా పెళ్లయిన అమ్మాయిని అత్తాగారింట్లో ఉండనివ్వకుండా పుట్టింటికి పంపించేస్తారు. మళ్లీ శ్రావణ మాసం వచ్చాకే తిరిగి అత్తారింటికి తీసుకొస్తారు. ఇలా ఆషాఢంలో భార్యాభర్తలను దూరంగా ఉంచడానికి పెద్ద కారణమే ఉంది? ఆషాఢంలో పెళ్లిళ్లు చేయకపోవడానికి కారణం కూడా అదే? ఆ కారణమేంటంటే..

ఆషాఢ మాసంలో వాతావరణంలో చాలా మార్పులు చోటు చేసుకుంటుంటాయి. వాతావరణం చల్లబడటం ద్వారా బ్యాక్టీరియా, వైరస్‌లు పెరిగి అంటువ్యాధులు ఎక్కువగా వస్తుంటాయి. ఇలాంటి సమయంలో కొత్త పెళ్లి కూతురు గర్భం దాలిస్తే పుట్టబోయే బిడ్డపై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే పిండానికి తొలి మూడు నెలలు చాలా కీలకమైన సమయం. ఆ సమయంలోనే అవయవాలు ఏర్పడటం మొదలవుతుంది. ఇలాంటి సమయంలో తల్లి అంటువ్యాధుల బారిన పడితే కడుపులోని బిడ్డపై కూడా ఆ ప్రభావం పడుతుంది. అది కాకుండా ఆషాఢంలో గర్భం వస్తే.. మండు వేసవిలో కాన్పు ఉంటుంది. అంటే ఆ ఎండ తీవ్రతను తల్లీ బిడ్డ ఇద్దరూ తట్టుకోలేరు. దీంతో ఇద్దరికీ అనారోగ్య సమస్యలు వస్తాయి. అందుకే ఆషాఢంలో కొత్తగా పెళ్లయిన భార్యాభర్తలను దూరంగా ఉంచుతారు. అదీకాకుండా పెళ్లయిన కొత్తలో భార్యాభర్తల మధ్య విపరీతమైన ప్రేమ, ఆకర్షణ ఉంటాయి. అలాంటి సమయంలో నెల రోజుల పాటు దూరం ఉంటే ఎడబాటు వల్ల కలిగే బాధేంటో వారికి అర్థమవుతుంది. దీంతో వాళ్లు జీవితాంతం అన్యోన్యంగా ఉంటారని అలా చేస్తారు.

ఆషాఢంలో పెళ్లిళ్లు ఎందుకు చేయరు?

ఆషాఢంలో పూజలు, వ్రతాలు, రథయాత్రలు, పల్లకి సేవ వంటివి ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఆలయాలు భక్తులతో రద్దీగా ఉంటాయి. దీంతో పూజలతో పూజారులంతా బిజీగా ఉంటారు. దీంతో పెళ్లి తంతు నిర్వహించడానికి సమయం ఉండదు. అంతేకాకుండా ఆషాఢ మాసంలో సప్త ధాతువులు సరిగ్గా పనిచేయవు, వర్షాలు కురవడంతో పొలం పనులు కూడా అధికంగా ఉంటాయి.. అలాగే ఆషాఢంలో గర్భధారణకు అనువైన మాసం కాదని పురాణాలు పేర్కొంటున్నాయి. అందుకే ఆషాఢంలో పెళ్లిళ్లు చేయరు.

## తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు ఆర్థిక సహాయం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర ఆదేశాలతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ బాధిత బాలిక గొల్లూరి వింద్యా వాహిని ( 4 ) నాన్నమ్మ పతేడి సింహచలానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఐటిడి ఏ లో అందజేసి ఆదుకున్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , ఐటిడిఏ పి ఓ మాట్లాడుతూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినే వెంటనే సంప్రదించాలని సూచించారు . అరకు వ్యాలీ మండల కేంద్రంలో విద్యుత్ ప్రమాదానికి గురై తలిదండ్రులను కోల్పోయిన చిన్నారికి అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు . చిన్నారి తలిదండ్రులు గొల్లూరి డొంబు దొర , పార్వతి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందడంతో విద్యా వాహినిని ఆమె నాన్నమ్మ పతేడి సింహచలం సంరక్షిస్తోంది .

## గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని పీఎంపీ వైద్యులకు డాక్టర్ ఐ.వి.రావు సూచించారు.జూలై 1 జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా,ఆంధ్రప్రదేశ్ వారు ఏర్పాటు చేసిన డాక్టర్స్ డే కి ముఖ్యఅతిథిగా, సన్మాన గ్రహీతగ విచ్చేసిన డాక్టర్ ఐ.వి.రావు మాట్లాడుతూ యమ్‌బిబియస్,యండీలు చేసిన డాక్టర్లు పల్లెల్లో వైద్య సేవలు అందించేందుకు సుముఖంగా లేకపోవడంతో, పి యమ్ పి సేవలు చాలా ఉపయోగపడుతున్నాయని, వీరు మరింత మెరుగైన సేవలు అందించడానికి ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే వీరి పిల్లలు చాలామంది డాక్టర్లుగా తయారవ్వడం ఆనంద దాయకమని, వారిని కొన్ని సంవత్సరాలు పాటు గ్రామాల్లో వైద్య సేవలు అందించే విధంగా ప్రోత్సహించాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్యం అందించి, ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్‌లకు తరలించి ప్రాణాలు కాపాడాలని ఐ.వి.రావు తెలిపారు.మరోక అతిధి డాక్టర్ యస్వీ రమణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువ మంది పి యమ్ పి డాక్టర్లను నమ్ముతారని, అటువంటి వారికి వైద్య సేవలు అందిస్తున్న వీరిని కొనియాడారు. ఈ సందర్భంగా పి యమ్ పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు గంగుమళ్ళ రాంబాబు మాట్లాడుతూ, డాక్టర్ బి సి రాయ్ జనన, మరణ రోజైనా జూలై ఒకటిని డాక్టర్స్ డే గ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలియచేస్తూ, తమ సంఘం ఏర్పడి 60 సంవత్సరాలు పూరైన సందర్భంగా ప్రసిద్ధి చెందిన, ప్రముఖులైన డాక్టర్ల ను ఈరోజు సన్మానించడం ఆనందదాయకంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన డాక్టర్ చవ్వాకులశేషగిరిరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఐవిరావు, డాక్టర్ యస్ వి రమణలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు,డాక్టర్ చవ్వాకుల హిమబిందు, డాక్టర్ కట్టా రామకృష్ణ, డాక్టర్ పోలిశెట్టి విజయదీప్తి ,సంఘ నాయకులు నిడమర్తి జయసూర్య, వి బి టి రాజు, తోరాటి ప్రభాకరరావు, కే యస్ యన్ బాబు, వై యస్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులేని ఆసుపత్రులు సీజ్



**విజయనగరం:** ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న రెండు కళ్ల ఆసుపత్రులను, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్‌వి రమణకుమారి సీజ్ చేశారు. జిల్లా వైద్యారోగ్యశాఖ డెమో బృందంతో కలిసి డిఎంఅండ్‌హెచ్‌ఓ, శుక్రవారం విజయనగరం పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ అనుమతులు తీసుకోకుండా, చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న సింధూరా ఐ క్లీనిక్, శంకర్ ఐ హాస్పటల్ (విజన్ సెంటర్) ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ, కంటి వైద్యులు లేకుండా, కళ్ల ఆసుపత్రులను నిర్వహించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అటువంటి వారు కేవలం కళ్లజోడు షాపులను మాత్రమే నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా క్లీనిక్కులు గానీ, ఆసుపత్రులు గానీ, నర్సింగ్‌హోమ్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లు, డెంటల్ క్లీనిక్కులు, ల్యాబ్ లు గానీ నిర్వహిస్తే, వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## 1, 2 వార్డు లలో బి. జె. పి. కార్యవర్గ సమావేశం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలసలో 1,2 వార్డుల మండల అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో ఆదర్శనగర్ లో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది .

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఉప్పాడ అప్పారావు హాజరైనారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అప్పారావు మాట్లాడుతూ ఇంటింటా సర్వే లో బాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమైన రీతిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మండల అధ్యక్షులు శీరపు రామలక్ష్మి మాట్లాడుతూ 2019 నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అందులో ముఖ్యం గా 11రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి కార్యకర్తలకు వివరించి ప్రతీ కార్యకర్త కూడా పథకాలపై అవగాహన కల్పించుకుని ప్రజలకు అర్థమైన రీతిలో తెలియజేప్పి స్థానిక ఇబ్బందులు తెలుసుకుని వాటిపై పోరాటం చేసి బి జె పి పార్టీ నీ మండల స్థాయి నుండి బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి కురుమెళ్ల కవిత వైస్ ప్రెసిడెంట్లు శీరపు. గోవిందరావు, పెదగాడా విజయ, కురుమెళ్ల వెంకటేశ్వర్రావు, సెక్రటరీ రిక్క మంగవేణి సిరుగుడి సునీత మహిళా మోర్చా రేఖ రేణుక, సోషల్ మీడియా కన్వీనర్ సావాడ ప్రసన్న, కో కన్వీనర్ శీరపు ధరణి, ఓబీసీ మోర్చా సెక్రటరీ పంపాన సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు తోనంగి రాము కార్యకర్తలు నీలిమ, అరుణ, గుజ్జు నర్సుబాయి, శేషు, పవన్,శ్రీను పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఆర్టీసీ చార్జీలు వెంటనే తగ్గించాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు వైసీపీ ప్రభుత్వం తీసుకున్న ఆర్టీసీ చార్జీలు పెంపు నిర్ణయం అమానుషమని ఇప్పటివరకు పెంచిన గ్యాస్ పెట్రోలు నిత్యవసర సరుకులు విద్యుత్ చార్జీలు పెంపుతో ప్రజలు చాలా ఇబ్బందులు పాలవుతున్నారు ఇదివరకే2019 లో 675 కోట్ల రూపాయలు ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలపై మరలా 13-04-2022 లో 1500 కోట్లు పెంచి ఇప్పుడు డీజిల్ సెస్ రూపంలో ఆర్టీసీ చార్జీలు 820 కోట్లు పెంచి మొత్తం 2995 కోట్లు భారం ప్రజలపై మోపి సామాన్యుల నడ్డి విరిచారు. కక్ష కట్టి వేధిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారు. తప్పుడు నిర్ణయాలతో అన్ని నిత్యవసర సరుకులు దారుణంగా పెంచి సామాన్యుడిపై బాదుడు ని ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి. సామాన్యుడు బ్రతుకు ఈ ప్రభుత్వ హయాంలో అత్యంత భారంగా మారింది. ఇప్పటికైనా కళ్ళు తెరిచి పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే తగ్గించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు డిమాండ్ చేశారు.

## జగన్నాధుని రథోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో శుక్రవారం వైభవంపేతంగా జరిగిన శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవంలో మాజీ శాసనసభ్యుడు అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతేగాక పురవీధులలో రథాన్ని ఊరేగిస్తున్న యువకులతో పాటు పీలా పాల్గొని యువకులను ఉత్తేజపరిచారు. రథోత్సవంలో భాగంగా వరుణదేవుడు వానజల్లుల కురిపించడంతో రథాన్ని లాగే యువకులు ఆనందంతో తడిసి ముద్దయ్యారు. రంగులు జల్లుకుని చిందులు వేశారు. జై జగన్నాథ స్వామి జై అంటూ స్వామివారికి జై జై లు పలుకుతూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిచారు. రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## భీమిలి పార్టీ కార్యాలయంలో వి. విజయసాయి రెడ్డి జన్మదిన వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి వెన్నంటే అంతరంగికునిగా ఎల్లవేళలా వెన్నంటే ఉంటూ వైయస్ఆర్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ లీడర్ వి. విజయసాయి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. శతవసంతాలు పుట్టినరోజులు జరుపుకోవాలని, మీరు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసావాచా కర్మణా ఆకాంక్షిస్తున్నాను. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, 3వ వార్డు ఇన్చార్జి మైలపల్లి షణ్ముఖరావు, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగ రావు, 1వ వార్డు అధ్యక్షులు జగ్గుపిల్లి ప్రసాద్ , పిఎసిఎస్ చైర్ చైర్మన్ అక్కరమాని రామునాయుడు, మూడవ వార్డు ప్రధాన కార్యదర్శి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, శ్రీ నూకాలమ్మవారి ట్రస్టీ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, బీసీ సెల్,ఎస్సీ ఎస్టీ సెల్, ప్రచార, వికలాంగుల కమిటీ అధ్యక్షులు కోండ్రు రామసూరప్పడు, అనపర్తి సూర్యప్రకాశ్రావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, బోని శ్రీనివాసరావు,గొరపల్లి సన్యాసిరావు ,కార్యదర్శిలు చెల్లూరి గౌరి నాయుడు, బూర నాగరాజు, వాసుపల్లి ఎల్లాజీ రావు, కర్రోతు నాగేంద్ర కుమార్, బాకీ రమణారెడ్డి, గుండాసు మధు నాయుడు, డింగి దుర్గారెడ్డి, వాడమొదుల జగ్గారావు, బొత్తల ప్రతాప్, పీతల శంకర్రావు, కందివలస నరేంద్ర కుమార్, కందివలస రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 3, 4 వార్డులలో బి. జె. పి. మండల సమావేశం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతాపార్టీ విశాఖపట్నం పార్లమెంటు జిల్లా భీమిలి అర్బన్ మండల (జివిఎంసి 3, 4 డివిజన్ల) సమావేశం భీమిలి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఈ మండల సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అడుసుమిల్లి కేశవకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులకు మార్గదర్శనం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ప్రతి పథకంలో కేంద్రం యొక్క వాటా సింహభాగమని, కాబట్టి స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి మొత్తం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతుందని, ఈ విషయాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్క బీజేపి కార్యకర్తకు ఉందన్నారు.

ఈ సమావేశంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో వున్న ప్రతీ పేద కుటుంబానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా సంవత్సరానికి 6 వేలు, ప్రదాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇంటి నిర్మాణానికి లక్షా యాబై వేలు, ఆయుష్మాన్ భారత్ ద్వారా సంవత్సరానికి 5 లక్షల వరకూ వైద్య సేవ, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా సంవత్సరం 6 నెలలు నుంచి ప్రతీ ఒక్కరికి ఉచితంగా 5 కేజీల బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గం 4 రాజకీయ తీర్మానాలను (కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం సమస్యను , మండలంలో వున్న అంగన్ వాడీ కేంద్రాల్లో వున్న సమస్యలను, అపరిశుభ్రంగా వున్న భీమిలి బీచ్ సమస్య, (పూర్తి కాని బీచ్ రోడ్డు సమస్య ) ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సమావేశంలో మండల ఇన్చార్జ్ మరియు జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షులు కోడూరి సంజీవరావు, జిల్లా కార్యవర్గసభ్యులు బత్తిన వెంకట రమణ, మండల ప్రధాన కార్యదర్శులు సారికి సన్యాసిరావు, బడే విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు పోలుబోతు విజయ, చెన్నా రాము, కురందాసు చిట్టెమ్మ, చిట్టూరి సోమరాజు, పాసి అప్పల నాయుడు, కార్యదర్శులు తీగల ప్రభాకరరావు, కురందాసు లక్ష్మి, మోర్చా అధ్యక్షులు జరజాపు అచ్చిబాబు, నల్లి సత్యం, కార్యవర్గ సభ్యులు సూరాడ అమ్మోరమ్మ, డొకర లక్ష్మి, రాంబక్త రాము, డొకర సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 13 వార్డు లో ఇళ్ల పట్టాల పంపిణీ

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు లో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయం 7 అన్న క్యాంటీన్ వద్ద సచివాలయం 4,6,7,9 లో 756 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలును వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల ముఖ్యఅతిథిగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 13వ వార్డులో 1924 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు .



ఈ కార్యక్రమంలో ఏ. పీ. డీ. వో గంగాధర్ సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4న కలెక్టరేట్‌లో అల్లూరి విగ్రావిష్కరణ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈనెల 4 వ తేదీన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టరేట్ ఆవరణలో తొమ్మిది అడుగుల అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ఐటి శాఖల మంత్రి చర్యలు తీసుకున్నామని రాష్ట్ర పారిశ్రామిక , గుడివాడ అమర్నాధ్ తెలిపారు . శుక్రవారం కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి విగ్రహం ఆవిష్కరణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు . ఆయన చాంబరులో అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ను కలిసి తగు సూచనలు జారీ చేసారు . ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం , వీడియో కాన్ఫరెన్స్ హాలు , మినీ సమావేశ మందిరం , వివిధ విభాగాలను మంత్రికి జిల్లా కలెక్టర్ చూపించి వివరించారు . ఈ కార్యక్రమంలో పాడేరు , అరకు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , చెట్టి పాల్గుణ , ఎపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు టి . నరసింగరావు ,, చెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి కమిషనర్ ను కలసిన బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశను శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో హైదరాబాద్ నుండి వచ్చిన బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ డాక్టర్ ఆండ్రూ ఫ్లెమింగ్ కలిసారు. ఈ సందర్భంగా యు.కె. ఇండియా భాగస్వామ్యంలో భాగంగా నగరం ఘన వ్యర్థాల నిర్వహణ పైన, పలు ప్రాజెక్టుల పైన చర్చించారు. నగరంలో కమిషనర్ నిషేదిత ప్లాస్టిక్ నిర్మూలనకు చేస్తున్న కృషిని అభినందించారు.

ఈ సమావేశంలో పట్టణ మరియు వాతావరణ మార్పు సీనియర్ అడ్వైజర్ జావైద్, డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్ వరుణ్ మాలి, సీనియర్ ట్రేడ్ అడ్వైజర్ ప్రవళిక ఇనాల తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పదో తరగతి తప్పిన విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన వెసులుబాట్లు ఇవే!

ఆంధ్రప్రదేశ్ లో పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ (జూలై 2022) పరీక్షలు రాసే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పరీక్షల్లో పాసయ్యే వారిని కంపార్ట్మెంటల్ అని కాకుండా రెగ్యులర్ విద్యార్థులుగానే పరిగణిస్తామని తెలిపింది. వారికి రెగ్యులర్ విద్యార్థులకు మాదిరిగానే పరీక్షల్లో వచ్చిన మార్కుల ప్రకారం డివిజన్లను కేటాయిస్తామని ఊరట కల్పించింది. ఈ మేరకు నిబంధనలు సడలిస్తూ జగన్ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ వెసులుబాటు ఈ ఒక్క విద్యాసంవత్సరానికి మాత్రమే వర్తించనుందని పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ లో 2021-22కి సంబంధించి పదో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 27 నుంచి మే 9 వరకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాలను జూన్ 6న విడుదల చేశారు. కోవిడ్ కారణంగా గత రెండేళ్లుగా స్కూళ్లు సరిగా నడవకపోవడం ముఖ్యంగా 8 9 తరగతుల విద్యార్థులకు పాఠాల నిర్వహణ పూర్తిస్థాయిలో లేకపోవడంతో వారు చాలా వెనుకపడ్డారు. దీంతో పదో తరగతి పరీక్షల్లో దాదాపు 2 లక్షల



మంది ఉత్తీర్ణులు కాలేకపోయారు. గత 22 ఏళ్లలోనే అతి తక్కువగా 67 శాతం మాత్రమే ఉత్తీర్ణత శాతం నమోదైంది.

ఈ నేపథ్యంలో కోవిడ్తో తలెత్తిన ఇబ్బందులతో విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పదో తరగతిలో తప్పిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించింది. సాధారణంగా రెగ్యులర్ పరీక్షల్లో ఫెయిలై సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఆయా సబ్జెక్టులలో ఎన్ని మార్కులు సాధించినా కంపార్ట్మెంటల్ పాస్గానే పరిగణిస్తారు తప్ప డివిజన్లను కేటాయించరు. అయితే ఈసారి సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈ నిబంధన నుంచి మినహాయింపునిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

జూలై 6 నుంచి 15 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పదో తరగతి తప్పిన విద్యార్థులు చెల్లించాల్సిన పరీక్ష ఫీజులను కూడా ప్రభుత్వం రద్దు చేసింది. అలాగే ఈసారి రెగ్యులర్ పరీక్షల్లో పాసై కొన్ని సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చినవారికి బెటర్మెంట్ పరీక్షలు రాసుకునే అవకాశం కూడా కల్పించింది. ఇంటర్మీడియెట్లో తప్ప పదో తరగతిలో ఇలా బెటర్మెంట్ పరీక్షల విధానం లేదు.

కానీ కోవిడ్తో విద్యార్థులు ఇబ్బందిపడటంతో వారికి మార్కులను పెంచుకునేందుకు ఈ అవకాశం కల్పించింది. 49 అంత కంటే తక్కువ మార్కులు వచ్చినవారు రెండు సబ్జెక్టుల్లో బెటర్మెంట్ పరీక్షలు రాసుకునేందుకు అవకాశమిచ్చారు.

సప్లిమెంటరీ పరీక్షల సమయంలోనే ఈ బెటర్మెంట్ విద్యార్థులూ పరీక్షలు రాయనున్నారు. కాగా టెన్త్ విద్యార్థులకు మాదిరిగానే ఇంటర్మీడియెట్ విద్యార్థులను కూడా సప్లిమెంటరీ పరీక్షల్లో కంపార్ట్మెంటల్ పాస్గా కాకుండా రెగ్యులర్ విద్యార్థులుగా పరిగణించి డివిజన్లు ఇవ్వాలని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

# ఆన్లైన్ సినిమా టికెట్ల విక్రయంపై ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు షాక్!

ఆంధ్రప్రదేశ్ లో అన్ లైన్ సినిమా టికెట్ల వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ఆన్లైన్ ద్వారా ప్రభుత్వమే సినిమా టికెట్లు విక్రయించుకోవాలనుకోవడంపై హైకోర్టు స్టే విధించింది. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 69ను నిలిపివేసింది. తదుపరి విచారణను జూలై 27కి వాయిదా వేసింది. ప్రభుత్వమే సినిమా టికెట్లు విక్రయించాలనుకోవడంపై తీవ్ర స్థాయిలో ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. అయితే బుక్ మై షో వంటివి ప్రజలను దోపిడీ చేస్తున్నాయని.. అందుకే వినోదాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఆన్లైన్ టికెట్లను అమ్మడానికి నిర్ణయించిందని ప్రభుత్వం చెప్పిన సంగతి తెలిసిందే.

ప్రభుత్వమే ఆన్లైన్లో సినిమా టికెట్ల విక్రయించడంపై హైకోర్టులో జూన్ 28 29 తేదీల్లో రెండు రోజులపాటు వాదనలు జరిగాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు జూలై 1న తన తీర్పును ప్రకటిస్తానని తెలిపిన సంగతి తెలిసిందే. సినిమా టికెట్లను ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎఫ్డీసీ) ద్వారా ఆన్లైన్లో విక్రయించుకునేందుకు వీలుగా ప్రభుత్వం తెచ్చిన సవరణ చట్ట నిబంధనలతో పాటు ఉత్తర్వులను సవాలు చేస్తూ బుక్ మైషో యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఇప్పటికే పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాజ్యాలు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజుల ధర్మాసనం ముందు విచారణకు వచ్చాయి. కొంతకాలం ప్రభుత్వం తెస్తున్న వ్యవస్థను కొనసాగనిద్దామని అప్పుడు మీరు (బుక్ మైషో) వ్యక్తం చేస్తున్న భయాందోళనలు నిజమో కాదో తేలిపోతుందని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్



వాదనలు వినిపిస్తూ.. సినీ ప్రేక్షకుల ప్రయోజనాలను పరిరక్షించేందుకే ఆన్లైన్ టికెట్ వ్యవస్థను తీసుకొస్తున్నామని తెలిపారు. బుక్ మైషో లాంటి సంస్థలు రకరకాల చార్జీల పేరుతో చేస్తున్న దోపిడీని అడ్డుకునేందుకే ప్రభుత్వం రంగంలోకి దిగిందన్నారు. ఆన్లైన్ టికెట్ వ్యవస్థను ఏపీఎఫ్డీసీ ద్వారా అనుసంధానం చేస్తున్నామన్నారు.

ఆన్లైన్ టికెట్లను 50 శాతం సీటింగ్ కెపాసిటీకి పరిమితం చేసి మిగిలిన టికెట్లను థియేటర్లో నేరుగా ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా వంద శాతం టికెట్లను ఆన్లైన్లో బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాయన్నారు. రూ.100 బేస్ రేటు కలిగిన టికెట్ను బుక్ మై షో రూ.145కు విక్రయిస్తోందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. టికెట్ విక్రయాల్లో ఏ మాత్రం పారదర్శకత పాటించడం లేదన్నారు.

దేశంలోనే అత్యధిక గ్రాస్ సాధించిన బాహుబలి%--%2 సినిమాకు కేవలం 50 శాతం ఆక్యుపెన్సీనే బుక్ మైషో లాంటి సంస్థలు చూపాయని నివేదించారు. ఏపీ ఎఫ్డీసీతో అనుసంధానానికి అత్యధిక థియేటర్లు అంగీకరించాయన్నారు. పన్ను ఎగవేతలకు కూడా అడ్డుకట్ట పడుతుందన్నారు. ఆన్లైన్ టికెట్ విక్రయాలపై తామేమీ నిషేధం విధించలేదని నియంత్రణ మాత్రమే చేస్తున్నామన్నారు. కొత్త పోర్టల్ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రభుత్వానికి 2 శాతం లోపు సర్వీస్ చార్జి చెల్లిస్తే సరిపోతుందన్నారు. ప్రభుత్వం పోటీదారుగా వ్యవహరించదని ధర్మాసనానికి స్పష్టత ఇచ్చారు.

ఇక బుక్ మైషో తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న ఆన్లైన్ టికెట్ వ్యవస్థ ద్వారా గుత్తాధిపత్యం ఏర్పడుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని ఇలాంటి వ్యవస్థ వల్ల వ్యాపారం చేయడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వానికి 2 శాతం సర్వీసు చార్జీ చెల్లించాలంటే తాము వినియోగదారుడి నుంచి అధిక మొత్తాలు వసూలు చేయాల్సి ఉంటుందన్నారు. దీంతో ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం వద్దకే వెళతారని అంతిమంగా తమ వ్యాపారాలు మూతపడతాయని నివేదించారు. జూలై 2 నుంచి కొత్త విధానం అమలు చేయకుండా యథాతథస్థితి కొనసాగించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

ఇక జూలై 2 నుంచి కొత్త విధానం అమలుకు ఏపీఎఫ్డీసీతో ఒప్పందం చేసుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపు సీనియర్ న్యాయవాది సీవీ మోహన్రెడ్డి నివేదించారు. లేదంటే లైసెన్సులు రద్దు చేస్తామని బెదిరిస్తోందన్నారు. ఒప్పందాల కోసం ఒత్తిడి చేయకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ఈ సమయంలో ఏజీ శ్రీరామ్ జోక్యం చేసుకుంటూ 80 శాతం థియేటర్లకు బీ లైసెన్సులు లేవని తెలిపారు.

ఈ నేపథ్యంలో అందరి వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వానికి షాక్ ఇస్తూ తీర్పునిచ్చింది. ప్రభుత్వం ఆన్లైన్లో సినిమా టికెట్ల విక్రయించడంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

# కరాటే శిక్షణ పిల్లలకు ఎంతో ప్రయోజనకరం



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు వేలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జీ.డి. బాబు గారు అరకులోయ మండలం కేంద్రంలో గల బాల బాలికల కరాటే శిక్షణ తరగతులను సందర్శించి గిరి బాల నేస్తం క్లబ్ తరగతుల వద్దకు చేరుకొని బాల బాలికలలో ఉత్సహ పరచారు ఈ సందర్భముగా సిఐ గారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో బాల బాలికలకు ఇటువంటి శిక్షణ తరగతులు నిర్వహించడం ఆనందదాయకం బాల బాలికలకు మానసిక ఉల్లాసానికి శరీర దారిద్ర్యానికి తమను తాము రక్షించుకోవడానికి.కరాటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లలను ఇటువంటి కరాటే శిక్షణ తరగతులు లో పాల్గొనేలా చైతన్య పరచాలని విజ్ఞప్తి చేసి అంతే కాకుండా సిఐ గారు కూడా కొన్ని మెళకువలు నేర్పారు ఈ కార్యక్రమంలో గిరి బాల నేస్తం క్లబ్ జిల్లా కన్వీనర్ వి.వి.విజయ కరాటే మాస్టర్ రాజు.మయూరి బట్టల షాపు రాజు గారు పెదలబుడు సర్పంచ్ దాసు బాబు, పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాడు నేడు మ్యాపింగ్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రెండవ విడుమన బడి నాడు నేడు మ్యాపింగ్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. పాడేరు ఐటిడి ఏ కార్యాలయం నుండి 11 మండలాల గిరిజన సంక్షేమ ఓల శాఖ ఇంజనీర్లు , సహాయ గిరిజన సంక్షేమాధికారులు , ఎం ఇ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ దశ మన బడి నాడు నేడు కింద పాడేరు ఐటిడి ఏ పరిధిలో 395 పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామ న్నారు . 166 పాఠశాలలకు రివాల్వింగ్ ఫండ్ ను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు . రివాల్వింగ్ ఫండ్ వచ్చిన పాఠశాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు . సిమెంటు , ఇసుక కొనుగోలు చేయాలని సూచించారు . విద్యుత్ పరికరాలు ప్రభుత్వం దశలో నిర్దేశించిన విధంగా కొనుగోలు చేయాలన్నారు . మొదటి పాఠశాలలను సుందరీకరణ పనులు చేసి అభివృద్ధి చేసిన విధంగా రెండవ దశలో పనులు పూర్తి చేయాలన్నారు . మన బడి నాడు నేడులో మంచి పాటించాలన్నారు . ప్రమాణాలు అవసరమైన చోట నాణ్య పరీక్షలు చేయించి తాగునీటి జియాలజిస్టులతో సమకూర్చాలన్నారు . పాఠశాలలను ఆహ్లాద కరంగా తీర్చి దిద్దాలన్నారు . వనరులను ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి వి ఆర్ ఎం రాజు , 11 మండలాల డిఇలు, ఏఇలు, ఎం.ఇ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# 72 వార్డులో ఘనంగా పట్టాలు పంపిణీ పండగ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలని పేదల జీవితాల్లో వెలుగులు చూడాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టాలు పంపిణీ పండుగ గాజువాక నియోజకవర్గము 72వ వార్డులో వార్డ్ ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు) లిలిఆధ్వర్యంలో పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ లితిప్పల దేవన్ రెడ్డిలి పాల్గొని పట్టాలు పంపిణీ చేశారు. ఈ గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో అక్కచెల్లమ్మలకు పండుగ వాతావరణం నెలకొంది అని అన్నారు. గాజువాక నియోజకవర్గ పరిధిలో లి72వ వార్డు లో 796లి పట్టాలు పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే లిలి72వ వార్డులో ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు) లిలిఆధ్వర్యంలో పేదలకు పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం పేదలకు, వార్డు ప్రజలకు పండుగ అని అన్నారు. వార్డ్ ఇన్చార్జ్ శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, వార్డు అభివృద్ధి నా ధ్యేయంగా పని చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి నాయుడు, డేవిడ్ జేమ్స్, ధనలక్ష్మి, పూడి శాంతి, నిర్మల, దీప్తి, ఆదిలక్ష్మి, విజయ, నాగమణి, సాయి వరలక్ష్మి, మధుసూదన్ రెడ్డి, అనుపమ, పైడ్రాజు, వరలక్ష్మి, ఏ పీ డీ సంతోష్, సి ఓ లక్ష్మి, ఆర్పి జయలక్ష్మి, నాగమణి సచివాలయం అడ్మిన్స్, సెక్రటరీస్, వాలంటీర్స్, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మతం మారిన గిరిజనులను ఎస్ టి జాబిత నుంచి తొలగించాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మతం మారిన గిరిజనులు కు ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలని జనజాతి టగిరిజనఊ సురక్ష మంచ్ సహా ప్రాంత ప్రముఖ్ జీ.ఎస్ గోపాల్ నాగ్ అన్నారు, శుక్రవారం అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు పట్టణం లో తలరిసింగి జంక్షన్ నుంచి చిట్టి నాయుడు పెట్రోల్ బంక్ వరకు మతం మారిన గిరిజనులను ఎస్ టి జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమం అనంతరం జనజాతి సురక్ష మంచ్ జిల్లా ప్రతినిధి పాంగి. రామయ్య అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో జనజాతి సురక్ష మంచ్ రాష్ట్ర సహా ప్రాంత ప్రముఖ్ జీ. ఎస్ గోపాల నాగ్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పాటించని ఇతర మతాలను స్వీకరించిన గిరిజనులను ఎస్ టి జాబిత నుండి తొలగించి, వారికీ రిజర్వేషన్ లు రద్దు చెయ్యాలని, దీనిని పార్లమెంట్ లో చట్టం చేసి నిజమైన గిరిజన ప్రజలకు న్యాయం చెయ్యాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు, అనంతరం జనజాతి రాష్ట్ర ప్రతినిధి మాట్లాడుతూ మినుముల గోపాల పాత్రుడు మాట్లాడు తూ మన హిందూధర్మం గంగ నీరు, పరమతం ఎండ మావి అని, మన హిందూ ధర్మం పై అనేక దాడులను దుష్ట శక్తులు పాల్పడుతున్నదని , ఇక నైనా హిందూ బంధువులు అందరూ మేల్కొని హిందూ ధర్మం ను కాపాడు కోవాల్సిన అవసరం ప్రతి గిరిజనుడి పై ఉందన్నారు,ఇతర మతాల వారు గిరిజనులను మతమార్పిడి లు చెయ్యటానికి అనేక ప్రలోభాలు చేస్తుందని, వాటిని నిరోధించేందుకు గిరిజన యువత జాగృతం కావాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమం లో జనజాతి సురక్షా మంచ్ జిల్లా సభ్యులు మచ్చమ్మ,పల్లుల బాలకృష్ణ,పాకాల పాడు గురుదేవుల ఆశ్రమం అధ్యక్షులు మత్యరాస. మత్యరాజు, కిముడు అచ్చమ్మ, ఏజెన్సీ 11 మండలాల నుంచి అధిక సంఖ్యలో గిరిజన ప్రజలు, యువత పాల్గొన్నారు.

# స్పందనకు వినతులు వెల్లువ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లు వెత్తాయి . జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ , సబ్ కలెక్టర్ వి . అభిషేక్తో కలిసి ఏజెన్సీ నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 130 ఫిర్యాదులను స్వీకరించారు . ఈసందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి సదుపాయాలు, భూ సమస్యలు , రహదారి సదుపాయాలు ఉద్యోగ అవకాశాలు, అటవీ హక్కు పత్రాలు , ఇళ్ల స్థలాలు మంజూరు వంటి సమస్యలపై అధికంగా ఫిర్యాదులు అందాయి . పెదబయలు మండలం పాత్రికేయులు కె . చిట్టిబాబు , సి.హెచ్. మత్స్యరాజు, కె.శ్రీను , ఎల్ . విశ్వనాథం , ఎం.అశోక్ కుమార్ , కె . కొండబాబు తదితరులు పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు .\ ఏకల్య పాఠశాలల్లో పూర్తి స్థాయిలో సిబి ఎస్ ఇ ఆంగ్ల మాధ్యమం ఉపాధ్యాయులను నియమించాలని పాడేరు , హుకుంపేట పెదబయలు , అనంతగిరి , జి.మాడుగుల మండలాలకు చెందిన విద్యార్థుల తలిదండ్రులు సి.హెచ్ . మతరాజు , పి . సుబ్రమణ్యం తదితరులు ఫిర్యాదు చేసారు. అనంతగిరి మండలం కొత్తూరు గ్రామ పంచాయతీ దంసరాయి గ్రామస్తులు దలేసి సిద్ధు , బడ్నాయిని బచ్చమ్మ తదితర 10 మంది రైతులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు .

కొయ్యూరు మండలం దొడవ గొయ్యి గ్రామానికి చెందిన పి . సుబ్బారావు , ఎస్ . రమేష్ , దొడవ గొయ్యి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు .\ జి.కె. వీధి మండలం రింతాడ పంచాయతీ గొడిచింత గ్రామస్తుడు కొయ్యం బాలరాజు కాఫీ లైజన్ వర్కర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసారు .\ చింతపల్లి మండలం ఎర్ర బొమ్మలు పంచాయతీ ఎంపిటిసి ఎస్ . సత్తిబాబు పెద్దగెడ్డ గ్రామం నుండి కొండ వంచుల గ్రామానికి రోడ్డు వేయాలని వినతిపత్రం అందజేసారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ బి.దయానిధి , గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డివి ఆర్ ఎం రాజు , కె . వేణుగోపాల్ , పంచాయతీ రాజ్ ఇ ఇ కె . లావణ్య కుమార్ , జిల్లా పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్ , కాఫీ భాస్కరరావు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుజాత , పరిపాలనాధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలోని అల్లూరి పోరాట ప్రాంతాలను అభివృద్ధి చేయండి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడి బ్రిటిష్ పాలకులపై సాయుధ పోరాటం జరిపిన పోరాట ప్రాంతాలను అభివృద్ధి చేయాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు కోరారు.

అల్లూరి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పాడేరులో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో, పాడేరుసబ్ కలెక్టర్ చేతుల మీదగా అల్లూరి చిత్రపటాలను ఆవిష్కరింపజేశారు జాతీయ యువజన సంఘం రూపొందించిన అల్లూరి చిత్రపటాలను సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు జిల్లా కలెక్టర్ తదితరులకు అందజేశారు.

ఈ సందర్భంగా సంఘం తరపున అధికారులకు అందజేసిన వినతిపత్రంలో అల్లూరి జిల్లా పరిధిలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట ప్రాంతాలను,స్మారక మందిరాలను సంరక్షించి, అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కోరారు అల్లూరి సీతారామరాజు తన రెండేళ్ల సాయుధపోరాటంలో ఆరు పోలీస్ స్టేషన్ల పై దాడి చేయగా అందులో నాలుగు స్టేషన్లు పాడేరు జిల్లా పరిధిలోనే ఉన్నాయన్నారు అంతేకాకుండా అల్లూరి బ్రిటిష్ దొరలకు పట్టుబడిన మంప, అల్లూరిని తుపాకీ తూటలతో బ్రిటిష్ పాలకులు హతమార్చిన రాజేంద్రపాలెం ప్రాంతాలు అల్లూరి



జిల్లా పరిధిలోనే ఉన్నాయన్నారు

అంతేకాకుండా ఆనాడు సీతారామరాజు దాడి జరిపిన అడ్డతీగల పోలీస్ స్టేషన్ యథాతథంగా ఉందని, బ్రిటిష్ పాలకులు అల్లూరికి 50 ఎకరాల భూమి ఇచ్చిన అడ్డతీగల మండలం పైడిపుట్టు గ్రామం కూడా అల్లూరి జిల్లా పరిధిలోనే ఉందన్నారు. కొయ్యూరు మండలం మంప రాజేంద్రపాలెం ప్రాంతాల్లో గల అల్లూరి స్మారకమందిరాల పరిరక్షణకు అవసరమైన సంరక్షకులను కూడా నియమించాలని పడాల తన మెమోరాండంలో కోరారు.

ఈనెల నాలుగో తేదీన అల్లూరి జయంతి వేడుకలను అల్లూరి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో పడాల తో పాటు సంఘ కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, సభ్యులు పి గంగరాజు కొరాబు గణపతి నాయుడు, మర్రి కామరాజు విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించేవరకు మండల కేంద్రాల్లో నిరసనలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు పెంపుదలను నిరసిస్తూ అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సామాన్యుల ప్రయాణించే పల్లె వెలుగు బస్సులలో ప్రతి కిలోమీటర్ 10 పైసలు చొప్పున ఏసీ బస్సులలో 20 పైసలు చొప్పున చార్జీలు పెంచడంతో పాటు డీజిల్ సెస్ టోల్ ఫీజు సేఫ్టీ సెస్ ప్రయాణికుల నుండి వసూలు చేయాలంటూ నియంతృతంగా ఆర్టీసీ డిపోలకు ఆదేశాలు ఇవ్వడం ద్వారా జగన్ రెడ్డి రివర్స్ పాలనలో సామాన్యుల జీవన ప్రమాణాలను దెబ్బ తీసే విధంగా ఆర్టీసీ చార్జీలు ఉన్నాయనినాగ జగదీష్ అన్నారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే కరోనా సమయంలో డిసెంబర్ 2019 లో మొదటిసారిగా 675 కోట్లు పెంచారని ఇప్పుడు రెండోసారి 1500 కోట్లు భారాన్ని ప్రజలపై మోపి మొత్తంగా 2175 కోట్లు ప్రతి సామాన్య ప్రయాణికులపై నాగ జగదీష్ అన్నారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం పై బాదుడే బాదుడు ప్రచారం చేసి ప్రజల ఓట్లు కాజేసి వారిపైనే బాదుడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆర్టీసీ చైర్మన్ గా ఉన్న మల్లికార్జునరెడ్డి చెప్పిన మాటలకు ఆర్టీసీ యాజమాన్యం చెప్పిన మాటలకు పొంతన లేకుండా ఉన్నాయని నాగ జగదీష్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 31% వాటా ఉండటం వల్ల ఆర్టీసీ ఆవిర్భవించిందని జగన్ రెడ్డి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకునే అర్హత లేదని ఆర్టీసీ విలీనం కాకుండా ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం అంటూ మాట మార్చి మడం తిప్పారని నాగ జగదీష్ అన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం విలీనం చేసుకున్నామని గొప్పలు చెప్పుకున్న నాయకులు వారి పెన్షన్ విధానం పై స్పష్టత ఇవ్వలేదు రివైజ్డ్ పెన్షన్ పథకం 1989 ని చేయాలని కార్మిక సంఘాల కోరుతున్న జగన్ రెడ్డి పట్టించుకోవడంలేదని నాగ జగదీష్ తెలిపారు. ఏదో విధంగా రాష్ట్రంలో ప్రజల మీద ఇటు ఆర్టిసి డిపో ఖాళీ స్థలాల పైన బి ఓ టి ప్రాతిపదికన 33 సంవత్సరాలు లీజుకి ఇచ్చే పేరుతో ఈ భూభకాసురుడు జగన్ భూములను కబ్జా చేయడానికి కుట్ర పన్నుతున్నాడని జగన్ రెడ్డి పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించే వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు ఊరేగింపులు చేసే జగన్ రెడ్డి మోసాలను బయట పెడతామని నాగ జగదీష్ హెచ్చరించారు.

# పాల ఉత్పత్తిదారుల భవనాన్ని ప్రారంభించిన మంత్రిబూడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాడుగుల నియోజకవర్గం చీడికాద మండలం పాల ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవనాన్ని రాష్ట ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ వైస్ ఛైర్మన్ అడారి ఆనంద్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 82వ వార్డులో 48 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక శాసనసభ్యులు, మంత్రి గుడివాడ అమర్నాథ్ కృషితో 82 వ వార్డుకు జీవీఎంసీ నుంచి మంజూరైన 48 లక్షల రూపాయలతో త్వరలోనే పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నామని స్థానిక కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మందపాటి సునీత పేర్కొన్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థ అనకాపల్లి జోన్ 82 వ వార్డు పరిధిలోని నర్సింగరావు పేట, చవితినవీధి, రజక వీధి, దుర్గా లాడ్జి వీధి, పాత కరెంట్ ఆఫీస్ వీధి, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వీధుల్లో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, జోనల్ కమిషనర్ శ్రీమతి కే. కనకమహాలక్ష్మి లతో కలిసి ఆమె విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలం నుంచే వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు. ఒకటో తేదీ కావడంతో పింఛన్ల పంపిణీని పరిశీలించారు. పింఛన్ల పంపిణీ వివరాలను వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సకాలంలో పింఛన్లను అందజేయాలని వారిని కోరారు. రజక కాలనీలో పాత బోరు పాడైపోయిందని తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు సమస్యను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అధికారులతో ఆమె మాట్లాడి శనివారం ఉదయం కొత్తబోరు పనులను ప్రారంభిస్తామని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 48 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు త్వరలోనే గౌరవ మంత్రివర్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్ శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభిస్తారన్నారు. ఈ నిధులతో చవితినవీధి, పూడిమడక రహదారిలో ఉన్న ఆశీలు మెట్ట జంక్షన్ల వద్ద నూతన రహదారుల నిర్మాణ పనులు, పాత కరెంట్ ఆఫీస్ వీధి, శారదాకాలనీ ల్లో కాలువల నిర్మాణ పనులు చేపట్టనున్నామని ఆమె వివరించారు. మంత్రి అమర్నాథ్ గారి సహకారంతో మరిన్ని నిధులు సాధించి వార్డు పరిధిలో మిగిలి ఉన్న సమస్యలు కూడా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. మాజీ కౌన్సిలర్ చవితిన కాంతం, పార్టీ నాయకులు గైపూరి రాజు, కూండ్రపు సత్తిబాబు, కోన ఉమ, ఈదలపాక శివ, కాతా ముఖేష్, మురళీ, చింతా రాంజీ, పేలూరి కళ్యాణ్, సతీష్ రెడ్డి, డొంక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ జ్యోతి అల్లూరి జయంతి గోడపత్రికల ఆవిష్కరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి వేడుకల్లో భాగంగా జులై 4వ తేదీన భీమవరంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చేతుల మీదుగా విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు జరుగునున్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని విశాఖ క్షత్రియ సంక్షేమ సమితి ప్రతినిధులు హరి వర్మ, ప్రవీణ్ బాబు, దిలీప్ పిలుపునిచ్చారు. అనకాపల్లి విజయా రెసిడెన్సి లో గురువారం అల్లూరి జయంతి వేడుకలపై జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో 125 వ జయంతి వేడుకల పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు, రాష్ట్రానికి జాతీయస్థాయి గుర్తింపు తీసుకొచ్చిన అలుపెరగని పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఘనంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. స్వాతంత్ర పోరాటంలో ముందుగా ప్రకటించి బ్రిటిష్ సేనల పై దాడి చేసిన ఘన చరిత్ర అల్లూరి సీతారామరాజు కే దక్కిందన్నారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో కులాలు, మతాలు, రాజకీయాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి క్షత్రియ సంక్షేమ సమితి (రాజపుత్ర సమాజ్) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దంతులూరి రాజాబాబు, పెనుమత్స కృష్ణం రాజు, కోశాధికారి పిఎస్ రాజు, సంయుక్త కార్యదర్శి కొప్పెర్ల సత్యనారాయణ రాజు, సంఘ కార్యవర్గ ప్రతినిధులు గణపతిరాజు రాజా, రామకృష్ణ, బాబు, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు

# ఇండస్ట్రీకి.. పేరుతెచ్చే..చిత్రం..వాడు ఎవడు

## సినిమాటోగ్రాఫ్..మంత్రి.. తలసాని..శ్రీనివాస..యాదవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా విడుదలైన " వాడు ఎవడు " మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు టీజర్... రాజేశ్వరి సినీ క్రియేషన్స్ పతాకంపై మాధురి, పూజిత సమర్పణలో కార్తికేయ, అఖిల నాయర్ హీరో హీరోయిన్లుగా ఎన్.శ్రీనివాసరావు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న సస్పెన్స్ త్రిల్లర్ " వాడు ఎవడు " చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు టీజర్ ను తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ... టీజర్ చూసాను బాగుంది, ఇలాంటి యదార్థ సంఘటనల ఆధారంగా నిర్మించిన ఈ చిత్రం ఘనవిజయం సాధించాలని, ఇందులో నటించిన నటీనటులకు , సాంకేతిక నిపుణులకు మంచి పేరు రావాలని ఈ చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు అందజేశారు. కథ,మాటలు,స్రీన్ ప్లే రాజేశ్వరి పాణిగ్రహి మాట్లాడుతూ ... సమాజంలో జరుగుతున్న కొన్ని అసాంఘిక శక్తులను మహిళలు ఎదుర్కోలేక వాళ్ళ అందమైన జీవితాలు ఎలా అర్థాంతరంగా ముగుస్తున్నాయి వైజాగ్ లో జరిగిన ఇలాంటి కొన్ని సంఘటనల ను తీసుకోని దాని ఆధారంగా తీసిన సినిమా ఇది అని అన్నారు.

దర్శక నిర్మాత మాట్లాడుతూ ... ఈ చిత్రంలో మూడు పాటలు, మూడు ఫైట్లు ఉన్నాయి అని తెలియ జేశారు. ప్రమోద్ కుమార్ సంగీత దర్శకత్వంలోని మూడు పాటలు వైజాగ్ పరిసర ప్రాంతాలలోని, ఒరిస్సా అందమైన లొకేషన్లలో చిత్రీకరించామని, ఈ మూవీ ద్వారా సమాజానికి ఒక మంచి మెసెజ్ ఇస్తున్నామన్నారు.

ఇంకా ఈ చిత్రంలో శివ్ యువన్ ,ఆంజనేయులు , రాజ్ కుమార్ , బాబు దేవ్ హర్షిత హేమసుజాత జూలీ.తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ,మాటలు,స్రీన్ ప్లే : రాజేశ్వరి పాణిగ్రహి ,కెమెరా : విజయ్ గంద్రకోటి , సంగీతం : ప్రమోద్ కుమార్ ,బ్యాగ్రౌండ్ మ్యూజిక్ :రాజేష్ ,ఎడిటర్ : సాయి ఆకుల,నరేష్ , ఫైట్స్ : రాము , నిర్మాత, దర్శకత్వం : ఎన్.శ్రీనివాసరావు. ఆర్టిస్ట్స్......హర్షిత...హేమ..జూలై..సుజాత.

# అంగరంగ వైభవంగా శ్రీ జగన్నాధుని రథోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం అగ్గిమర్రి చెట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవం శుక్రవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆలయంలో స్వామివారికి సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించి. సుభద్ర బలబద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామివారిని రథంపై ఉంచి, ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రాల మధ్య స్వామి వారి రథోత్సవాన్ని వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు దంపతులు ప్రారంభించారు. ఊరేగింపు దిబ్బ వీధి, గంగిరావు చెట్టు, వీధి శతకం పట్టు, చిన్న రామస్వామి కోవెల,పెదరామస్వామి కోవెల, సంతోషిమాత ఆలయం వీధి, పరమేశ్వరి పార్క్ జంక్షన్ ,మెయిన్ రోడ్డు మీదుగా సాగి గూడ్స్ షెడ్డు వద్దనున్న ఇంద్ర ద్యుమ్న మందిరానికి చేరుకుంటుంది. ఇంద్ర ద్యుమ్న మందిరంలో సుభద్ర బలభద్ర సమేత శ్రీ జగన్నాథ్ స్వామి తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేంచేసి ప్రతిరోజు ప్రత్యేక పూజలు అందుకుంటారు. భక్తులకు ప్రతిరోజు ఒక్కొక్క అవతారంలో జగన్నాథుడు దర్శనమిస్తారు. ఈ రథోత్సవంల ఏర్పాట్లను వైసీపీ యువ నాయకుడు దాడి జై వీర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జి .వి .రమాబాయి, వైసిపి నాయకులు. సూరిశెట్టి రమణ అప్పారావు, పీలాశ్యాము. కోరుబిల్లి పరి, కోటిపల్లి జేజి బాబు, నాయుడు, ఆళ్ల ప్రవీణ్, రామచంద్రరావు, పట్టణ ఎస్సై రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు. జగన్నాధుని రథోత్సవంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


VEDA VIGNANA DIVAS

సప్తఋషీ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుగుచున్న
వేద దినోత్సవం ఈ సంవత్సరం కూడా 04.07.2022 న
ఇటీవల మూడు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చబడిన
జమ్మూ & కాశ్మీర్‌లోని చేయదలిచారు. 108 మంది చతుర్వేద పండితులచే
చతుర్వేదపారాయణ, దుర్గాసూక్తపారాయణ చేయదలిచారు



కావున వదాన్యులయిన దాతలు తమ శక్తిమేరకూ యధోచితంగా
తమ భూరి విరాళాన్ని అందజేయగలరు

Contact Details

M MADHAV SARMA
(FOUNDER&CHAIRMAN)
PH: +91 9492341294

Account details

Saptarushi Charitable Trust
A/C. No.31034845473
IFSC : SBIN0002716.

Website: saptarushi.in E-mail ID: saptarushi.vedam@gmail.com



జనహిత మ్యాట్రిమోనీ

బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

3-7-2022 (ఆదివారం)

మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు

వేదిక: జనహిత ట్రస్ట్ కార్యాలయము
9-3-16, పిఠాపురం కోలని, ఆటోమోటివ్ సిగ్నల్ ప్రక్కన,
మద్దిలపాలెం, విశాఖపట్నం- 530003
విశాఖ సమాచారమ్ దినపత్రిక ప్రాంగణం

బ్రాహ్మణ వధూవరులకు శాస్త్రీయ, ఆధునిక పద్ధతులలో సంబంధముల కొరకు వెంటనే సంప్రదించండి.

శ్రీ కె.వి.శర్మ: 8074541283, 7075408286
శ్రీమతి విశాలాక్షి: 7382962196
కాకినాడ: శ్రీ కె.బి.రామారావు: 9949413661

రిజిస్ట్రేషన్ రూ.1000/- మాత్రమే

5 సం॥లలో 1200 వివాహాల రికార్డ్ సృష్టించిన ఏకైక వివాహ వేదిక

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు
హైదరాబాద్, బెంగుళూరు, పూనే, ఢిల్లీ, చెన్నై మరియు విశాఖపట్నంలలో పనిచేయుచున్న సుమారు 150 మంది వధువులు, 200 మంది వరులకు సంబంధించిన వివరములు కలవు.

బ్యాంకు మరియు ప్రభుత్వ ఉద్యోగులు
బెంగుళూరు, చెన్నై మరియు విశాఖపట్నంలలో పనిచేయుచున్న వధువులు, వరులకు సంబంధించిన వివరములు కలవు.

పురోహితులు
దేవాదాయ ధర్మాదాయ శాఖలో ప్రభుత్వ పురోహితులుగా ఉద్యోగములు చేయుచున్న వరులు, పౌరోహిత్యం ద్వారా సంతృప్తికరమైన ఆదాయం పొందుతున్న వరులు, సంతృప్తికరమైన సంపద కలిగి, పాండిత్యంతో ఖ్యాతితో బాటు ఆర్జనను కూడా ఘనంగా కలిగిన వరులు, ప్రఖ్యాత పండితుల కుమారులై యుండి సొంత దేవాలయములు కలిగిన వరులు కలరు. పురోహితులకు, అర్చకులకు మాత్రమే తమ కుమార్తెలను ఇవ్వగోరు పురోహిత తల్లిదండ్రుల వివరముల కొరకు సంప్రదించండి.

వ్యాపారులు మరియు ప్రైవేట్ ఉద్యోగులు
స్వయం ఉపాధి పథకముల ద్వారాను, కుటుంబ పరమైన వ్యాపారముల ద్వారాను లాభదాయకమైన ఆర్జన కలిగి, అన్ని రకములుగా సంపదలు కలిగిన వరులు, తమ ప్రతిభాపాటవాలతో వివిధ ప్రైవేట్ సంస్థలలో మేనేజర్లుగాను, అకౌంటెంట్లుగాను, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లుగాను, పాత్రికేయులు గాను, పనిచేయుచూ తమను తాము సమర్థవంతమైన ఆదాయపరులుగా చూపుచున్న ప్రతిభావంతులైన వరులు కలరు.

వ్యాపారులు మరియు ప్రైవేట్ ఉద్యోగులు
స్వయం ఉపాధి పథకముల ద్వారాను, కుటుంబ పరమైన వ్యాపారముల ద్వారాను లాభదాయకమైన ఆర్జన కలిగి, అన్ని రకములుగా సంపదలు కలిగిన వరులు, తమ ప్రతిభాపాటవాలతో వివిధ ప్రైవేట్ సంస్థలలో మేనేజర్లుగాను, అకౌంటెంట్లుగాను, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లుగాను, పాత్రికేయులు గాను, పనిచేయుచూ తమను తాము సమర్థవంతమైన ఆదాయపరులుగా చూపుచున్న ప్రతిభావంతులైన వరులు కలరు.

న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, ఆడిటర్లు
సమాజంలో కీలకమైన వృత్తి మేధావులుగా పేరుగాంచిన న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు వరులుగా కోరువారు సంప్రదించండి.

మూగ, బధిరులు
విధి వశాత్తు బధిరులు, మూగ, అంధత్వం కలిగినను, వైకల్యాలను జయించి తమ ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగములు పొంది స్థిరమైన ఆదాయంతోను, పవిత్రమైన హృదయంతోను వివాహముల కొరకు ఎదురుచూస్తున్న నిత్య సంతోష వరుల కొరకు సంప్రదించండి.

విదేశీ సంబంధములు
అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్ దేశాలలో తమ ప్రతిభతో అత్యధిక ఆదాయం పొందుతున్న ఆంధ్ర బ్రాహ్మణ వరుల కొరకు సంప్రదించండి.

వితంతువులు
దురదృష్టవశాత్తు శాపగ్రస్తులై చిన్న వయస్సులోనే వితంతువులైన సంతానం లేని, సంతానం కలిగిన యువతులు, ఏ బాదరబందీ లేకుండా పిల్లలను పెళ్లిళ్లు చేసి పంపిన ఆరోగ్యవంతులైన నడి వయస్సు వితంతువులను పునర్వివాహం చేసుకొనకలిగిన ధీరోదాత్తులైన వారు సంప్రదించండి.

విడాకులు పొందిన వారు
జాతక రీత్యా అసమానతలు మరియు దోషపూరిత ముహూర్తముల కారణంగాను, ఇతరత్రా కారణములతోను వైవాహిక జీవితం కొద్ది కాలానికే ముగించి, చట్టబద్ధంగా విడాకులు పొంది పునర్వివాహం కొరకు ఎదురుచూస్తున్న సంతానం లేని, సంతానం కలిగిన వధువుల కొరకు సంప్రదించండి.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.